ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 24 మార్చి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 343 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## వక్ఫ్ బిల్లు.. రాజ్యాంగంపై దాడి!



# భద్రాచలం ఆలయ అభివృద్ధిపై సీఎం నజర్

**భూసేకరణ, నిధుల వివరాలు సిద్ధం చేయాలంటూ అధికారులకు ఆదేశం**

**సీతారాముల కళ్యాణానికి రావాలంటూ సీఎం రేవంత్‌కు మంత్రి సురేఖ ఆహ్వానం**



**హైదరాబాద్/భద్రాచలం, మార్చి 23 (అక్షరం న్యూస్):** భద్రాచలం దేవస్థానం అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి దృష్టి సారించారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన భూసేకరణ, నిధులకు సంబంధించి పూర్తి వివరాలను ఇవ్వాలంటూ అధికారులను ఆదేశించారు. భద్రాచలం దేవస్థానంలో ఏప్రిల్ 6న నిర్వహించే శ్రీరామనవమి కల్యాణ మహోత్సవానికి హాజరుకావాలంటూ ముఖ్యమంత్రిని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఆలయ అర్చకులు, అధికారులు ఆహ్వానించారు. ఆదివారం హైదరాబాద్‌లో సీఎంను ఆయన నివాసంలో కలిసిన వారు.. ఆహ్వా న పత్రాన్ని అందించారు. అలాగే డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రి తుమ్మలనూ ఆహ్వానించారు. అనంతరం శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్‌ను సీఎం, మంత్రులు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్.. భద్రాచలం ఆలయ అభివృద్ధికి అవసరమైన భూసేకరణ, ఇతర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వీటికి సంబంధించి పూర్తి వివరాలను అందించాలని ఆదేశించారు. అనంతరం దేవస్థానం రామాయణ పారాయణదారుడు ఎస్టీజీ అంతర్వేది కృష్ణమాచార్యులు రచించిన తెలుగు కావ్య ప్రబంధ కథలు గ్రంథాన్ని సీఎం ఆవిష్కరించారు. తెలుగులో ఎంతో మంచి గ్రంథాన్ని రా శారని కృష్ణమాచార్యులును ఆయన ప్రశంసించారు. కార్యక్రమంలో సీఎం సలహాదారు నరేందర్ రెడ్డి, దేవాదా య శాఖ ముఖ్య కార్యదర్శి శైల జా రామయ్యర్, ఆ శాఖ కమిషనర్ శ్రీధర్, భద్రాచలం ఆలయ ఈవో రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# 11 వేల ఎకరాల్లో నష్టం

**అధికారులు నివేదికను పంపాలి**

**రుణమాఫీపై విమర్శించే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదు**

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**హైదరాబాద్, మార్చి 23 (అక్షరం న్యూస్):** ఇటీవల కురిసిన వడగళ్ల వాన, ఈదురు గాలులకు రాష్ట్రవ్యాప్తంగా 13 జిల్లాల్లో 11 వేల ఎకరాల్లో పంటనష్టం జరిగినట్లు ప్రాథమిక నివేదిక వచ్చిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇప్పటివరకు ప్రాథమిక అంచనా వేసిన వ్యవసాయశాఖ అధికారులు..

## శ్రీరామనవమి ఏర్పాట్లపై మంత్రి
# పొంగులేటి సమీక్ష

భద్రాచలం : దక్షిణ అయోధ్య అయిన భద్రాచలంలో సీతా రాముల కల్యాణ ఉత్సవాన్ని తెలుగు రాష్ట్రాల్లో కోట్లాది ప్రజలు భక్తి తో వీక్షిస్తారని , ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏప్రిల్ మొదటి వారంలో జరిగే శ్రీ రామనవమి మహోత్సవానికి తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని , ఈసారి అంచనాకు మించి భక్తులు కూడా ఎక్కువగా హాజరయ్యే అవకాశం ఉందని కావున ఎవరికీ అసౌకర్యం కలగకుండా భారీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నవమి ఏర్పాట్ల పై మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు.




# సన్నబియ్యం వచ్చేస్తున్నాయ్

**గోదాముల నుంచి డిపోలకు బియ్యం తరలింపు ప్రక్రియ ప్రారంభం**

**29కల్లా అన్నిచోట్లకూ చేర్చే ప్రణాళిక.. ఏప్రిల్ కోటా 2 లక్షల టన్నులు**

**ఉగాది నుంచి సన్నబియ్యం.. సాగర్ ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరు**

**గత ప్రభుత్వం నీటి వాటాను సరిగా వినియోగించుకోలేదు**

**త్వరలో ఎస్ఎల్‌బీసీ పనులు తిరిగి ప్రారంభిస్తాం: మంత్రి ఉత్తమ్**



# త్వరలో ఎస్ఎల్‌బీసీ పునః ప్రారంభం

**చివరి గింజ పండే వరకు సాగర్ ఆయకట్టుకు నీరు అందిస్తాం: ఉత్తమ్**

పాలకవీడు, మార్చి 23

ఎల్ఎస‌బీసీ దుర్ఘటనతో పనులు నిలిచాయని, త్వరలోనే ఎస్ఎల్‌బీసీ పనులను తిరిగి ప్రారంభిస్తామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తిచేస్తామని చెప్పారు. సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం జాన్‌పహాడ్ దర్గాలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నల్లగొండ ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కలిసి ఆదివారం ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న అనంతరం డెక్కన్ సిమెంట్ కర్మాగారంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. డిండి ప్రాజెక్టు పనులు వేగవంతం చేస్తామన్నారు. గత బీ ఆర్ఎస్ పాలకుల నిర్లక్ష్యంతో బ్రాహ్మణవెల్లెంల ప్రా జెక్టు వెనకబడిందని, దాన్ని పూర్తిచేస్తామని చెప్పా రు. నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ లిఫ్టులను పూర్తి స్థాయిలో మరమ్మతు చేయించి పూర్తి సామర్థ్యంతో పనిచేసేలా చూస్తామని హామీ ఇచ్చారు.



# బెట్టింగ్ యాప్స్ రచ్చలోకి అగ్ర నటులు

**బెట్టింగ్ యాప్స్ రచ్చలోకి అగ్ర నటులు**

**బాలకృష్ణ, ప్రభాస్, గోపీచంద్‌పై సైబర్ క్రైం విభాగానికి న్యాయవాది ఫిర్యాదు**

**ఫన్-88యాపను ప్రమోట్ చేశారని ఆరోపణ.. రాష్ట్రంలో బెట్టింగ్ యాప్స్‌పై 385 ఫిర్యాదులు**



హైదరాబాద్, మార్చి 23 (అక్షరం న్యూస్): బెట్టింగ్ యాప్స ప్రమోషన్ల రచ్చలోకి తెలుగు సినీ రంగ అగ్ర నటులు వచ్చి చేరారు. ఈ మేరకు సినీనటులు బాలకృష్ణ, ప్రభాస్, గోపీచంద్‌పై సైబర్ క్రైం విభాగానికి ఆన్‌లైన్‌లో న్యాయవాది ఇమ్మనేని రామారావు ఆదివారం ఫిర్యాదు చేశారు. నందమూరి బాలకృష్ణ, తొట్టెంపూడి గోపీచంద్, ఉప్పలపాటి వెంకటసూర్యనారాయణ రాజు అలియాస్ ప్రభాస్ చైనీస్ బెట్టింగ్ యాప్ అయిన ఫన్-88ను ప్రమోట్ చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. యాప్ నిర్వాహకులు మ్యూల్ (ఇతరుల ఆధార్ నంబర్లతో వారికి తెలియకుండానే తీసుకున్న) ఖాతాల ద్వారా కోట్లాది రూపాయలను చైనాకు తరలించారని వివరించారు. దేశ భద్రతకే సవాల్‌గా మారిన ఫన్-88 బెట్టింగ్ యాప్ గూగుల్ ప్లేస్టోర్‌లో అందుబాటులోనే ఉందని, దాన్ని వెంటనే బ్లాక్ చేయాలని రామారావు కోరారు. కాగా, బెట్టింగ్ యాప్స్, వెబ్‌సైట్లపై రాష్ట్రంలోని వివిధ పోలీసు స్టేషన్లు, సైబర్ క్రైం, సైబర్ సెక్యూరిటీ బ్యూరోల్లో ఇప్పటిదాకా 385 కేసులు నమోదైనట్లు సమాచారం. అయితే, బెట్టింగ్ యాప్స ప్రమోషన్లలో పాల్గొన్న వారికి నోటీసులు ఇచ్చి విచారించడానికి ముందు భిన్న కోణాల్లో దర్యాప్తు చేపట్టాలని ఉన్నతాధికారుల నుంచి స్టేషన్‌హౌస ఆఫీసర్లకు ఆదేశాలు అందినట్లు తెలుస్తోంది.

ఆత్మహత్య కేసులను రీఓపెన్ చేసి, ఆయా మరణాలకు ఏయే బెట్టింగ్ యాప్స కారణం? ఎవరెవరు ఆ యాప్‌లను ప్రమోట్ చేశారు? అనే విషయాలను ధ్రువీకరించుకుని, అన్నింటినీ ఆ కేసుకు జతపర్చాలని సూచించినట్లు సమాచారం. కాగా, బెట్టింగ్ యాప్స ద్వారా వేల కోట్ల రూపాయల దంతా సాగుతోందని, ఇందులో అధిక శాతం వాటా చైనా కంపెనీలదేనని దర్యాప్తు అధికారులు పేర్కొంటున్నారు. ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌కు సంబంధించి ప్రభుత్వ అనుమతులు ఉన్న భారతీయ కంపెనీలు 28శాతం జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుంది

# సన్నబియ్యం వచ్చేస్తున్నాయ్

**హైదరాబాద్, మార్చి 23 (అక్షరం న్యూస్):**
ఉగాది రోజు నుంచి రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో.. రేషన్ డిపోలకు సన్నబియ్యం వచ్చేస్తున్నాయి. గోదాముల్లో(ఎంఎల్ఎస్ పాయింట్లు) నిల్వ ఉన్న సన్న బియ్యాన్ని చౌక డిపోలకు చేర్చే ప్రక్రియను రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆదివారం ప్రారంభించింది. సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూర్యాపేట జిల్లాలోని మట్టపల్లిలో ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో తొలుత ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే సన్నబియ్యం రవాణా ప్రక్రియను ప్రారంభించారు. నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఉన్న గోదాముల నుంచి.. చౌకడిపోలకు బియ్యాన్ని తరలించారు. సోమవారం నుంచి ఇతర జిల్లాల్లో కూడా సన్నబియ్యం రవాణా ప్రారంభిస్తామని పౌర సరఫరాల శాఖ అధికారులు తెలిపారు. సాధారణంగా ప్రతి నెల ఒకటో తేదీ నుంచి చౌక డిపోల్లో బియ్యం పంపిణీ ప్రారంభమవుతుంది. అయితే, ప్రభుత్వ నిర్ణయంతో ఈసారి మార్చి 30, ఉగాది రోజునే సన్నబియ్యం పంపిణీ ప్రారంభించనున్నారు. దీంతో మార్చి29 కల్లా రాష్ట్రంలోని అన్ని చౌకడిపోలకు సన్నబియ్యాన్ని చేర్చడమే లక్ష్యంగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు.

ఏప్రిల్ నెల కోటాకు సుమారు 2 లక్షల టన్నుల సన్నబియ్యాన్ని సర్దుబాటు చేస్తున్నారు. కొన్ని జిల్లాల్లో సన్నబియ్యం లేకపోతే.. ఇతర జిల్లాల నుంచి తరలించి గోదాముల్లో నిల్వ చేస్తున్నారు. గత ఖరీఫ్ సీజన్‌లో ప్రభుత్వం కనీస మద్దతు ధరకు అదనంగా క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ ఇచ్చి రైతుల నుంచి సన్నాలు సేకరించింది. గత వానాకాలంలో ప్రభుత్వం 54 లక్షల టన్నుల ధాన్యం సేకరించి మిల్లర్లకు అప్పగించింది. రైస్‌మిల్లర్లు 36 లక్షల టన్నుల బియ్యాన్ని తిరిగి ప్రభుత్వానికి అప్పగించాల్సి ఉండగా ఇప్పటిదాకా 12 లక్షల టన్నుల బియ్యం మాత్రమే వచ్చింది. పీడీఎస్ అవసరాలకు ప్రతి నెలా 2 లక్షల టన్నుల బియ్యం అవసరం. వానాకాలంలో సేకరించిన ధాన్యం వార్షిక కోటాకు సరిపోయే పరిస్థితి లేదు. దీంతో యాసంగి సీజన్‌లో సేకరించే ధాన్యం నుంచి మిగిలిన బియ్యం ప్రొక్యూర్మెంట్ చేసేలా పౌరసరఫరాల శాఖ ఏర్పాట్లు చేస్తోంది. పీడీఎస్ ద్వారా పేదలకు పంపిణీ చేసే బియ్యాన్ని 'బలవర్ధక బియ్యం'(ఫోర్టిఫైడ్ రైస్) రూపంలోనే ఇవ్వనున్నారు. తాజాగా ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబరు7లో ఈ విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. కాగా, ఇదివరకు పంపిణీ చేసినట్లుగానే.. ఆహార?భద్రత కార్డుల్లో సభ్యులుగా ఉన్నవారికి ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేయనున్నారు. ఇది వరకు రాష్ట్రంలో 90 లక్షల రేషన్ కార్డులుండగా 2.81 కోట్ల మంది లబ్ధిదారులున్నారు. ఇటీవల కొత్త రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న నేపథ్యంలో ఈ సంఖ్య మరింత పెరగనుంది.

# వక్ఫ్ బిల్లు.. రాజ్యాంగంపై దాడి!

మత సామరస్యాన్ని దెబ్బతీసే బీజేపీ వ్యూహంలో భాగమే: జైరాం రమేశ్

న్యూఢిల్లీ, మార్చి 23: కేంద్రం తీసుకొచ్చిన వక్ఫ్ (సవరణ) బిల్లును రాజ్యాంగంపై దాడిగా కాంగ్రెస్ పేర్కొంది. శతాబ్దాల కాలం నుంచి బలంగా ఉన్న మన దేశ బహుళ మత సమాజ సామరస్యాన్ని దెబ్బతీసేందుకు బీజేపీ నిరంతరంగా చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా దీన్ని తీసుకొచ్చారని ఆరోపించింది. తప్పుడు ప్రచారం చేయడం, దురభిప్రాయాలను సృష్టించడం ద్వారా మైనారిటీ వర్గాలను బూచిగా చూపేందుకు బీజేపీ యత్నిస్తోందని విమర్శించింది. వక్ఫ్ బిల్లు పూర్తిగా లోపభూయిష్టమని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వక్ఫ్‌లను నిర్వహించేందుకు గత చట్టాల ద్వారా ఏర్పాటు చేసిన సంస్థల స్థాయి, అధికారాన్ని తగ్గించేందుకు యత్నిస్తున్నారని పేర్కొన్నారు. వక్ఫ్ ప్రయోజనాల కోసం భూమిని ఎవరు దానం చేయవచ్చో నిర్ణయించడంపై ఉద్దేశపూర్వకంగా అస్పష్టత ఇచ్చారని, వక్ఫ్ నిర్వచనాన్నే మార్చారని రమేశ్ ఆరోపించారు. వక్ఫ్ పాలనను బలహీనం చేసేందుకు ప్రస్తుతం ఉన్నచట్టంలోని నిబంధనలు తొలగించారని, వక్ఫ్ భూములను అక్రమించిన వారికి రక్షణ కల్పించేలా మార్పులు చేశారని ఆరోపించారు. వక్ఫ్ ఆస్తులపై వివాదాలు, వాటి రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన అం?శాలపై కలెక్టర్లు, నియమించిన ఇతర రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు విశేష అధికారాలు కల్పించడాన్ని ఆయన తప్పుబట్టారు.

బిల్లుకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఆందోళన

వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా దేశ వ్యాప్త ఆందోళన చేపట్టనున్నట్టు ఆదివారం ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ప్రకటించింది. ఈ నెల 17న ఢిల్లీలో నిర్వహించిన నిరసన ప్రదర్శన విజయవంతం కావడంతో జాతీయస్థాయి ఆందోళన జరపాలని కార్యాచరణ రూపొందించినట్టు తెలిపింది. ఇందుకోసం 31 మందితో యాక్షన్ కమిటీని ఏర్పాటు చేసింది. మొదట దశలో భాగంగా ఈ నెల 26న పట్నాలోని అసెంబ్లీ ఎదుట, 29న విజయవాడ (అమరావతి)లోని అసెంబ్లీ ఎదుట ధర్నాలు చేయనున్నట్టు తెలిపింది. 'వక్ఫ్ బిల్లుకు మద్దతు ఉపసంహరించండి...లేకుంటే మా మద్దతును కోల్పోతారు' అన్న సందేశాన్ని బీజేపీ మిత్ర పక్షాలకు పంపించడమే ఈ ధర్నాల ఉద్దేశమని పేర్కొన్నారు. అన్ని రాష్ట్రాల రాజధానుల్లో ప్రదర్శనలను జరుపుతామని, ముఖ్యంగా హైదరాబాద్, ముంబయి. కోల్‌కతా, బెంగళూరు, మలేర్‌కోట్లా (పంజాబ్), రాంచీల్లో భారీ ఊరేగింపులు ఉంటాయని వివరించారు.

బిల్లుకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఆందోళన

వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా దేశ వ్యాప్త ఆందోళన చేపట్టనున్నట్టు ఆదివారం ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ప్రకటించింది. ఈ నెల 17న ఢిల్లీలో నిర్వహించిన నిరసన ప్రదర్శన విజయవంతం కావడంతో జాతీయస్థాయి ఆందోళన జరపాలని కార్యాచరణ రూపొందించినట్టు తెలిపింది. ఇందుకోసం 31 మందితో యాక్షన్ కమిటీని ఏర్పాటు చేసింది. మొదట దశలో భాగంగా ఈ నెల 26న పట్నాలోని అసెంబ్లీ ఎదుట, 29న విజయవాడ (అమరావతి)లోని అసెంబ్లీ ఎదుట ధర్నాలు చేయనున్నట్టు తెలిపింది. 'వక్ఫ్ బిల్లుకు మద్దతు ఉపసంహరించండి...లేకుంటే మా మద్దతును కోల్పోతారు' అన్న సందేశాన్ని బీజేపీ మిత్ర పక్షాలకు పంపించడమే ఈ ధర్నాల ఉద్దేశమని పేర్కొన్నారు. అన్ని రాష్ట్రాల రాజధానుల్లో ప్రదర్శనలను జరుపుతామని, ముఖ్యంగా హైదరాబాద్, ముంబయి. కోల్‌కతా, బెంగళూరు, మలేర్‌కోట్లా (పంజాబ్), రాంచీల్లో భారీ ఊరేగింపులు ఉంటాయని వివరించారు.

## శ్రీరామనవమి ఏర్పాట్లపై మంత్రి

# పొంగులేటి సమీక్ష

ఆర్ అండ్ బి, విద్యుత్, ఆర్ డబ్ల్యూ ఎస్, శానిటేషన్, హెల్త్, రవాణా, ఫైర్, ఎక్సైజ్ తదితర శాఖల అధికారులను నవమికి జరుగుతున్న ఏర్పాట్లపై వివరాలను అడిగి మంత్రి తెలుసుకున్నారు.అంతకు ముందు నవమి వేడుకలకు సిద్ధమవుతున్న మిథిలా స్టేడియాన్ని పరిశీలించారు. జిల్లా కలెక్టర్, అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ%ౌ% తెలంగాణ ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని చాటేలా దేవాలయాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు తెలంగాణ అన్ని జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు. అందుకనుగుణంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.శ్రీరామనవమి వేడుకలకు ముఖ్యమంత్రి హాజరవుతారని మంత్రి తెలిపారు. మూడు రోజుల్లో మాడవీధుల విస్తరణకు అవసరమైన స్థల సమీకరణకు డబ్బులు చెల్లించి, శ్రీరామనవమి రోజున ముఖ్యమంత్రి చేతుల మీద గా మాడవీధుల విస్తరణ పనులు ప్రారంభోత్సవ కార్యక్రమం చేపడతామని పొంగులేటి తెలిపారు. .వేసవి అధికంగా ఉన్నందున మంచినీటి కేంద్రాలు, మజ్జిగ పంపిణీ కేంద్రాలను అధికంగా ఏర్పాటు చేయాలన్నారు. స్నానఘట్టాలను, ఆలయ పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.

ముఖ్యమంత్రి రేవంత్ సహ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర స్థాయి అధికారులు, వివిధ రంగాల ప్రముఖులు హాజరుకానున్న నేపథ్యంలో పార్కింగ్ కు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారువేడుకలకు హాజరయ్యే అతిథులందరికీ కావాల్సిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వీలైనన్ని ఎక్కువగా ప్రాథమిక చికిత్సా కేంద్రాలు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. కల్యాణం అనంతరం స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా దర్శన భాగ్యం కల్పించాలని తెలిపారు. ట్రాఫిక్ కు విఘాతం కలగకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అగ్ని ప్రమాదం జరగకుండా ముందుగానే ఫైర్ ఇంజన్లు అందుబాటులో ఉంచుకుని నవమి ఉత్సవాలను అట్టహాసంగా జరపాలని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

ఈ సమావేశంలో స్థానిక ఆర్డీవో దామోదర్ , వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎదురొచ్చిన మృత్యువు

**ఆర్టీసీ బస్సు, కారు ఢీ**

**కారులో ఉన్న 11 మందిలో..**

**దంపతులు, వారి కుమార్తె మృతి**

**కుమారుడి పరిస్థితి విషమం**

**సూర్యాపేట జిల్లా చివ్వెంలలో ఘటన**

సూర్యాపేటక్రైం, మార్చి 23 : సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలంలో ఆదివారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అతివేగంతో ప్రయాణిస్తున్న ఓ కారు, ఆర్టీసీ బస్సు ఎదురెదురుగా ఒకదానిని మరొకటి ఢీకొన్నాయి. ఈ ఘటనలో కారులో ఉన్న 11 మందిలో భార్యభర్తలు, వారి కుమార్తె సహా ముగ్గురు అక్కడికక్కడే మరణించారు. ఆ దంపతుల కుమారుడి పరిస్థితి విషమంగా ఉండగా.. మిగిలిన వారికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి.. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం కాంటాయపాలెం గ్రామానికి చెందిన గడ్డం రవీందర్(34) తన భార్య రేణుక(29), కుమార్తె రితిక(7), కుమారు రిషికృష్ణతో కలిసి హైదరాబాద్‌లో నివసిస్తున్నాడు. భార్య తరపున బంధువుల ఇంట్లో నిర్వహించిన ఉప్పలమ్మ పండుగ కోసం రవీందర్ కుటుంబసమేతంగా సూర్యాపేట జిల్లా ఆత్మకూర్(ఎస్) మండలం కోటపహాడ్ గ్రామానికి తన కారులో వచ్చాడు. బంధువులతో సరదాగా గడిపి మధ్యాహ్న భోజనం చేసిన తర్వాత రవీందర్ కుటుంబం హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమైంది. అయితే, వారితోపాటు బంధువులైన కదారి కరుణాకర్, ఆయన భార్య పుష్ప, గంధం మధు, సాత్విక దంపతులు, వారి పిల్లలు గంధం గగన్‌చందర్, గంధం మల్లికార్జున్, కదారి జస్విన్ అనే మరో బాలుడు కలిపి మొత్తం 11మంది ఆ కారులో బయలుదేరారు. అయితే, సాయంత్రం ఐదు గంటల సమయంలో చివ్వెంల మండలం బీబీగూడెం సమీపంలోకి రాగానే కారు.. సూర్యాపేట నుంచి ఖమ్మం వెళ్తున్న పల్లెవెలుగు బస్సు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు అవ్వగా.. రవీందర్, రేణుక, రితిక అక్కడికక్కడే మృతి చెందారు. రవీందర్ కుమారుడు రిషికృష్ణ పరిస్థితి విషమంగా ఉంది. అతడిని మెరుగైన చికిత్సకోసం హైదరాబాద్‌కు తరలించారు. మిగిలిన వారికి గాయాలయ్యాయి.

హనుమకొండ జిల్లాలో ..

హసన్‌పర్తి: హనుమకొండ జిల్లా హసన్‌పర్తిలో టిప్పర్ ఓ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టడంతో ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు మృతి చెందారు. హసన్‌పర్తి మండలం సీతంపేటకు చెందిన స్నేహితులు దుర్గం పవన్‌కల్యాణ్ (22), బౌతు మహేశ్ (20) ఆదివారం బైక్‌పై హసన్‌పర్తికి వెళ్లి సీతంపేటకు తిరిగి వస్తున్నారు. మార్గమధ్యలో ఓ మూల మలుపు వద్ద నేషనల్ హైవేకు మట్టి తరలిస్తున్న ఓ టిప్పర్ వారి బైక్‌ను అతి వేగంగా ఢీకొట్టింది. దీంతో పవన్ కల్యాణ్, మహేశ్ అక్కడికక్కడే మృతి చెందారు. ఘటనా స్థలంలో ఇద్దరు యువకుల మృతదేహాలను చూసిన టిప్పర్ డ్రైవర్ అక్కడి నుంచి పారిపోయినట్లు స్థానికులు చెప్పారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని మృతదేహాలను మార్చురీకి తరలించారు. పవన్ కల్యాణ్ మెకానిక్‌గా పనిచేస్తూ, మహేశ్ కూలీ పనులకెళుతూ కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నారు.

చేతికందొచ్చిన కుమారులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి.

ఔటర్‌పై రెండు కార్లు ఢీ

ఒకరి మృతి, ఐదుగురికి గాయాలు

నార్సింగ్, మార్చి 23 (ఆంధ్రజ్యోతి): డ్రైవర్ నిద్రమత్తో లేదా అతి వేగం కారణంగానో ఔటర్‌పై ఓ కారు డివైడర్‌ను ఢీకొట్టి ఎగిరి రోడ్డుకి అవతలివైపు వస్తున్న మరో కారుపై పడింది. హైదరాబాద్ నార్సింగ్ సమీపంలో ఔటర్ రింగ్ రోడ్డుపై శనివారం అర్ధరాత్రి జరిగిన ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. అప్పా నుంచి నార్సింగ్ వైపు వస్తున్న కారు నార్సింగ్ టోల్ గేట్ సమీపంలో డివైడర్‌ను ఢీ కొట్టి గాల్లోకి ఎగిరి అటు పక్క శంషాబాద్ వెళ్తున్న మరో కారుపై పడింది. ఈ ప్రమాదంలో డివైడర్‌ను ఢీ కొట్టిన కారు డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందగా, శంషాబాద్ వైపు వెళ్తున్న కారులోని ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన కారు డ్రైవర్‌ను శివరాంపల్లికి చెందిన ఆనంద్ కాంబ్లేగా గుర్తించారు. ప్రమాదం నిద్రమత్తుతోనా లేదా అధిక వేగం కారణంగా జరిగిందా అని విచారిస్తున్నారు.



## బెట్టింగ్ యాప్స్ రచ్చలోకి అగ్ర నటులు

జీఎస్టీ చెల్లించని గేమింగ్ యాప్స్ సంస్థలపై ఇటీవల జీఎస్టీ ట్యాక్స్ ఇంటెలిజెన్స్ అధికారులు కొరడా ఝులిపించారు. 357 వెబ్‌సైట్లను బ్లాక్ చేయడంతోపాటు బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్‌చేశారు. మరోవైపు రాష్ట్రంలో జియో ఫెన్సింగ్ టెక్నాలజీ ద్వారా బెట్టింగ్ సైట్లు యాక్సెస్ కాకుండా అడ్డుకోవడానికి సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటి వరకు 108 అక్రమ బెట్టింగ్ వెబ్‌సైట్లను బ్లాక్ చేయడంతోపాటు 133భారతీయ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్ సంస్థలకు నోటీసులు జారీ చేశారు. బెట్టింగ్ యాప్‌ల గురించి ఎలాంటి సమాచారం లేదా ఫిర్యాదు ఉన్నా 87126 72222 వాట్సాప్ నంబర్‌కు పంపించాలని సైబర్ క్రైం పోలీసులు పేర్కొంటున్నారు.

# 11 వేల ఎకరాల్లో నష్టం

గ్రామాల వారీగా సర్వేచేసి నివేదికలు ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు.రైతులు కూడా అధికారులకు సహకరించాలని, వాస్తవ సమాచారాన్ని అధికారులకు ఇవ్వాలని ఆయన ఆదివారం ఒక ప్రకటనలో సూచించారు. కాగా, అధికారంలో ఉన్నప్పుడు రుణమాఫీ పథకాన్ని అస్తవ్యస్తంగా అమలుచేసి, రెండు పర్యాయాలు చేతులెత్తేసిన బీఆర్ఎస్ పార్టీకి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కులేదని మంత్రి తుమ్మల అన్నారు. రుణమాఫీ-2024 ప థకాన్ని పక్కాగా అమలు చేసి ఇతర రాష్ట్రాలకు దిక్సూచిలా నిలిస్తే.. అభినందించాల్సిందిపోయి విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.

# త్వరలో ఎస్ఎల్‌బీసీ పునః ప్రారంభం

నెమ్మికల్ ఎత్తిపోతల పథకం పనులను పూర్తి చేస్తామన్నారు. గంధమల్ల ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదం తెలిపిందని, వాల్ పుట్టింగ్‌లు చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. కృష్ణానది నుంచి సాగర్‌కు వచ్చే నీటిలో కొంత కొరత ఉన్న మాట వాస్తవమేనన్న ఆయన గత ప్రభుత్వం నీటి వాటాను సరిగా వినియోగించుకోలేదని, ఈ పాపం వారిదేనని విమర్శించారు. శ్రీశై లం ప్రాజెక్టు నుంచి విద్యుదుత్పత్తిని ప్రారంభించి ఐదు టీఎంసీల నీటిని నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు తీసుకొస్తామన్నారు. చివరి గింజ పండేవరకు సాగర్ ఆయకట్టుకు నీరందిస్తామన్నారు. రేషన్‌కార్డున్న వారికి సన్న బియ్యం ఇచ్చే కార్యక్రమాన్ని ఈ నెల 30 (ఉగాది) నుంచి సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.

నల్లగొండ డ్రీమ్ ప్రాజెక్టు ఎస్ఎల్‌బీసీ

ఉమ్మడి నల్లగొండ జిల్లాకు ఎస్ఎల్‌బీసీ డ్రీమ్ ప్రాజెక్ట్ అని, దాన్ని త్వరలోనే పూర్తి చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రూ.2వేల కోట్లతో రోడ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. గత బీఆర్ఎస్ పాలనలో జిల్లా మంత్రిగా ఉన్న జగదీశ్‌రెడ్డికి ఎస్ఎల్‌బీసీ టన్నెల్ గురించి తెలియదని విమ ర్శించారు. సూర్యాపేటలో కేటీఆర్ గాలి మాటలు మాట్లాడాడని, వాటిని ప్రజలు పట్టించుకోరన్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులే వందశాతం విజయం సాధిస్తారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కె.జానారెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# ఆడపిల్ల పుడితే స్వీట్‌బాక్స్

**దివ్యాంగులకు ఉచితభోజనం**

**వినూత్న కార్యక్రమాలతో జనంలోకి**

**ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ శైలే విభిన్నం**



ఖమ్మం కలెక్టరేట్, మార్చి 23 : ఆడపిల్ల పుట్టిన కుటుంబానికి స్వీట్‌బాక్స్ అందించాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఆడపిల్ల పుట్టిన కుటుంబం ఇంటికి అధికారులు వెళ్లి శుభాకాంక్షలు తెలిపి, స్వీట్‌బాక్స్ అందించాలని సూచించారు. ఇంట్లో అమ్మాయి పుడితే అదృష్టం అనే భావన కల్పించడంతోపాటు తద్వారా ఆడ పిల్లల జననాల శాతం పెంచడమే లక్ష్యంగా 'గర్ల్‌ఫ్రైడ్' కార్యక్రమానికి కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ శ్రీకారం చుడుతున్నారు. ఇదొక్కటే కాదు.. జిల్లా కలెక్టర్‌గా ముజమ్మిల్‌ఖాన్ గతంలోనూ పలు వినూత్న కార్యక్రమాలతో సామాన్యులకు చేరువయ్యారు. కలెక్టరేట్‌లోని వేర్వేరు విభాగాల్లో పనుల కోసం జిల్లా నలుమూలల నుంచి వచ్చే సామాన్యుల్లో దివ్యాంగులు కూడా ఉంటారు. వారి ఆకలి తీర్చేందుకు ముజమ్మిల్‌ఖాన్ చర్యలు చేపట్టారు. దివ్యాంగులకు ఒక టోకెన్ ఇస్తారు.

ఆ టోకెన్ ఇచ్చిన దివ్యాంగులకు ఉచితంగా భోజనం పెడతారు. ఇక మహిళా సాధికారతను ప్రోత్సహించడానికి ముజమ్మిల్‌ఖాన్ చర్యలు చేపట్టారు. వారి అభివృద్ధికి కలెక్టరేట్ క్యాంటిన్‌తోపాటు జిల్లా లో 19 చోట్ల మహిళలతో టీ-క్యాంటిన్లు ఏర్పాటు చేయించారు. ఏ అధికారికి ఆలోచన రాని విధంగా థర్డ్ జెండర్ల ఆరోగ్యం కోసం జిల్లా ఆసుపత్రిలో ప్రత్యేక కేర్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. ఆర్థిక చేయూత కోసం వారితో స్వయం సహాయ సంఘాలు ఏర్పాటు చేయించారు. థర్డ్ జెండర్ల స్వయం సహాయ సంఘాలకు రుణాలందించి ప్రోత్సహించారు. భార్యాభర్తలు ఉద్యోగులైతే వారి పిల్లల ఆలనాపాలన కోసం కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా డేకేర్ సెంటర్ ఏర్పాటు చేయించడంతోపాటు దాని నిర్వహణకు సిబ్బందినీ నియమించారు.

## సైకిల్‌పై బస్టాండ్‌కు మెదక్ కలెక్టర్

**బస్సులో తిరుగు పయనం.. ప్రయాణికులతో ముచ్చట**



రామాయంపేట, మార్చి 23: మూడు రోజుల క్రితం పంట పొలాలను పరిశీలించిన మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ నేడు సైకిల్‌పై బస్టాండ్‌కు వచ్చి అందరినీ ఆశ్చర్యపరిచారు. కలెక్టర్ రాహుల్ ఆదివారం ఉదయం భార్య శ్రీజతో కలిసి సైకిల్ తొక్కుకుంటూ మెదక్ నుంచి 20 కి.మీల దూరంలోని రామాయంపేట బస్టాండ్‌కు వచ్చారు. బస్టాండ్‌లోని సౌకర్యాలను పరిశీలించారు. కలెక్టర్ వచ్చిన విషయం తెలిసిన వెంటనే డిపో మేనేజర్ సురేఖ బస్టాండ్‌కు వచ్చారు.ప్రయాణికులకు తాగునీటి సమస్య లేకుండా చూడాలని, పరిసరాల్లో చెత్తచెదారం లేకుండా చూడాలని ఆమెను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం భార్యతో కలిసి ఆర్టీసీ బస్సులో టికెట్ తీసుకుని సామాన్యుడిలా మెదక్‌కు తిరుగు ప్రయాణం అయ్యారు. ఆ సమయంలో ప్రయాణికులతో ముచ్చటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెదక్‌కు చేరుకున్నాక అక్కడి బస్టాండ్‌ను తనిఖీ చేశారు. వసతులను కల్పించాలని అధికారులకు రాహుల్ రాజ్ సూచించారు.

# వర్షాకాలం లోపు రోడ్డు అభివృద్ధి పనులు పూర్తి చేయాలి....

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**ఏదులాపురం మునిసిపల్ ప్రాంతంలో పర్యటించి పలు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి...**





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 23 (అక్షరంన్యూస్)

వర్షాకాలంలోపు ఏదులాపురం మునిసిపాలిటీలో చేపట్టిన రోడ్డు అభివృద్ధి పనులు పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం మంత్రి ఏదులాపురం మునిసిపల్ ప్రాంతంలో పర్యటించి పలు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు.గుర్రాలపాడులో 2 కోట్ల 85 లక్షలతో గుర్రాలపాడు నుండి కొత్త నారాయణపురం వరకు బీ.టీ. రోడ్డు నిర్మాణం, వెంకటగిరిలో 2 కోట్ల 4 లక్షలతో వెంకటగిరి ఎస్సీ, బీసీ కాలనీ నుండి ఖమ్మం గుదిమళ్ళ జెడ్పీ రోడ్డు వరకు బిటి రోడ్డు, గుదిమళ్ళలో కోటి 95 లక్షలతో గుదిమల్ల నుండి తొర్రివాగు డొంక రైస్ మిల్లు వరకు చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేసారు.

ఈ సందర్భంగా లిమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూలి ఏదులాపురం ప్రాంతంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని వచ్చే వర్షాకాలం లోపు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. ప్రజల అవసరాల మేరకు చేయవలసిన రోడ్డు నిర్మాణ పనులకు ప్రతిపాదనలు అందించాలని మంత్రి అధికారులకు సూచించారు.

అనంతరం మంత్రివర్యులు గుదిమల్లలోని తిరుపతమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు.

ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఆర్డీఓ నరసింహారావు, పంచాయతీ రాజ్ ఈఈ వెంకట్ రెడ్డి, మునిసిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, వివిధ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జన్మదిన వేడుకలు



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )మార్చి 23:**

రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం జన్మదిన వేడుకలు హైదరాబాద్ఆయన నివాసంలో ఆదివారం ఘనంగా జరిగాయి. జన్మదిన వేడుకలలో రఘునాథపల్లి మండలానికి చెం దిన జనగామ డిసీసీ కార్యదర్శి మంద రమేష్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కావటి భాస్కర్, ఎస్సీ సెల్ మండల అధ్య కుడు జీడికంటి రాజ్ కుమార్ తదితరులు పాల్గొని స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

# నవమికి సీఎం సారొస్తారు..

**అంచనాకు మించి భక్తులు వేడుకలకు హాజరయ్యే అవకాశం ఉంది..**

**భారీ ఏర్పాట్లు చేయండి..**

**తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.**




**మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్ తో కలిసి సమీక్షా సమావేశం..**

**వేడుకలకు సిద్ధమవుతున్న మిథిలా స్టేడియం పరిశీలన...**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 23 (అక్షరంన్యూస్)

భద్రాచలం : ఏప్రిల్ మొదటి వారంలో జరిగే శ్రీ రామనవమి మహెూత్సవానికి తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని , ఈసారి అంచనాకు మించి భక్తులు కూడా ఎక్కువగా హాజరయ్యే అవకాశం ఉందని కావున ఎవరికీ అసౌకర్యం కలగకుండా భారీ ఏర్పాట్లు చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులను ఆదేశించారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నవమి ఏర్పాట్ల పై మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆర్ అండ్ బి, విద్యుత్, ఆర్ డబ్ల్యు ఎస్, శానిటేషన్, హెల్త్, రవాణా, ఫైర్, ఎక్సైజ్ తదితర శాఖల అధికారులను నవమికి జరుగుతున్న ఏర్పాట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు నవమి వేడుకలకు సిద్దమవుతున్న మిథిలా స్టేడియాన్ని పరిశీలించారు. జిల్లా కలెక్టర్, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... శ్రీరామనవమి, పట్టాభిషేకానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు తెలంగాణ అన్ని జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు. అందుకనుగుణంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వేసవి అధికంగా ఉన్నందున మంచినీటి కేంద్రాలు, మజ్జిగ పంపిణీ కేంద్రాలను అధికంగా ఏర్పాటు చేయాలన్నారు. స్నానఘట్టాలను, ఆలయ పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ సహా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర స్థాయి అధికారులు, వివిధ రంగాల ప్రముఖులు హాజరుకానున్న నేపథ్యంలో పార్కింగ్ కు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. వేడుకలకు హాజరయ్యే అతిథులందరికీ కావాల్సిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వీలైనన్ని ఎక్కువగా ప్రాథమిక చికిత్సా కేంద్రాలు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. కల్యాణం అనంతరం స్వామి వార్ల దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా దర్శన భాగ్యం కల్పించాలని తెలిపారు. ట్రాఫిక్ కు విఘాతం కలగకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అగ్ని ప్రమాదం జరగకుండా ముందుగానే ఫైర్ ఇంజన్లు అందుబాటులో ఉంచుకుని నవమి ఉత్సవాలను అట్టహాసంగా జరపాలని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక ఆర్డీవో దామోదర్ , వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కెపిఆర్ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తా

## కాలనీ నూతన అధ్యక్షులు గంగాధర్



**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 23/ అక్షరం న్యూస్ :**

మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని కేపిఆర్ కాలనీలో సమస్యలను పరిష్కరించేందుకు అందరిని కలుపుకొని పనిచేస్తానని నూతన కాలనీ అధ్యక్షులు ఈ గంగాధర్ వెల్లడించారు. ఆదివారం కేపిఆర్ కాలనీ నూతన పాలకవర్గాన్ని కాలనీవాసులు ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఈ గంగాధర్ ఎన్నికయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేపిఆర్ కాలనీలో ప్రతి సమస్యను పరిష్కరించేందుకు చొరవతో పనిచేస్తున్నట్లు వివరించారు. ఏ సమస్య ఎదురైనా తమ దృష్టికి తేవాలని, వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని వెల్లడించారు. మంచినీరు, రోడ్లు, వీధిదీపాలు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం ఇలా ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు. ఈ కమిటీలో ఉపాధ్యక్షులు శేషు, రాజశేఖర్, గణేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సింహ రాజారెడ్డి, ఉప కార్యదర్శిలు లక్ష్మీనారాయణ, రాంబాబు, కోశాధికారి వేణు, సలహాదారులు, పాలకవర్గం సభ్యులు తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కే రామకృష్ణారెడ్డి, నాయకులు సిద్ధప్ప, మాజీ సర్పంచ్ యాలాల నరేష్, శ్రీ రాములు, రవికాంత్ రెడ్డి, రాజిరెడ్డి, మాజీ అధ్యక్షులు రమణారెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని రక్తదానం చేసిన హరీష్



**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 23/ అక్షరం న్యూస్ :**

భగత్ సింగ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భగత్ సింగ్ యూత్ అధ్యక్షులు హరీష్ అన్నారు. ఆదివారం భగత్ సింగ్, రాజ్గురు, సుకుదేవ్ ల వర్ధంతిని పురస్కరించుకొని భగత్ సింగ్ యూత్ హైదర్ షాకోట్ ఆధ్వర్యంలో తల సేమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన హరీష్ రక్తదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా విడిచిపెట్టిన భగత్ సింగ్ నేటి యువతకు ఆదర్శమన్నారు. ఆయన స్ఫూర్తిని గుండెల్లో నింపుకొని తోటి మనిషికి సాయం చేయాలని పిలుపునిచ్చారు. మనం రక్తదానం చేసి తల సేమియా వ్యాధిగ్రస్తులకు అండగా ఉన్నప్పుడే భగత్ సింగ్కు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎల్ ఎన్ కాలనీ అధ్యక్షులు చందు, బిఆర్ఎస్ పార్టీ బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి రాముడు యాదవ్, సామాజికవేత్త రాంప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయత.... మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

**తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**కొత్తగూడెం క్లబ్ లో కొత్తగూడెం నియోజకవర్గ ముస్లిం సోదరులకు మంత్రి పొంగులేటి ఇఫ్తార్ దావత్**

**1000మందికి పైగా ముస్లిం సోదరులు హాజరు.**






ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 23 (అక్షరంన్యూస్)

కొత్తగూడెం : పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు...ఆత్మీయత, మతసామరస్యానికి ప్రతీక అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కొత్తగూడెం క్లబ్ లో మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గ ముస్లిం సోదరులకు ఆదివారం ఇఫ్తార్ విందుని ఇచ్చారు. ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తో కలిసి హాజరైన ఈ ఇఫ్తార్ దావత్ లో నియోజకవర్గంలోని సుమారు 1000మందికి పైగా ముస్లిం సోదరులు, మత పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ%ో% ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. రంజాన్ పండుగ వారి జీవితాలలో సుఖసంతోషాలను నింపాలని ఆ అల్లాహ్ ను కోరుకుంటున్నట్లు మంత్రి తెలిపారు.



# జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జగదీష్ చందర్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) మార్చి 23:**

జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డిని మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు ఆదివారం పరామర్శించారు. ఇబ్రహీంపూర్ మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, లింగాల జగదీష్ చందర్ రెడ్డి తండ్రి లింగాల నరసింహా రెడ్డి మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం విదితమే. కార్యక్రమంలో లింగాల సతీష్ చందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, గుగ లోతు కొంరెల్లి, కొలిపాక మల్లేష్, అలేటి సిద్దేశ్వర్, మేడిపల్లి వెంకటేశ్వర్లు. లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మైనారిటీ సోదరులకు ఇఫ్తార్ విందు..

**మైనార్టీల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం..**
**మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమే..**
**యువ వికాసం ద్వారా మైనార్టీ యువకుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు..**
**ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపొందిస్తాయి..**
**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**



**పెద్దపల్లి ప్రతినిధి మార్చి 23 అక్షరం న్యూస్**

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలు చేపట్టిన పెద్దపల్లి ప్రాంత ముస్లిం సోదరులకు స్థానిక పెద్దపల్లి పట్టణంలోని ఎం.బి గార్డెన్స్ లో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన గౌరవ పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారు..ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూ..తెలంగాణలో మైనార్టీల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, మైనారిటీలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించి వారికి చదువు, ఉద్యోగాలలో పురోగతిని కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, రానున్న రోజుల్లో యువ వికాసం ద్వారా మైనార్టీ యువకుల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటునందిస్తామని, ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపొందిస్తాయని గౌరవ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. ఆదివారం రోజున పవిత్ర రంజాన్ పురస్కరించుకొని స్థానిక ఎంబీ గార్డెన్లో ముస్లిం సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందు నిర్వహించడం జరిగిందని నియోజకవర్గంలో ముస్లింల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, నేను ఎమ్మెల్యే గా గెలుపొందినపట్టినుంది పెద్దపల్లి పట్టణంలో ముస్లింల స్మశాన వాటికకు (ఖ్రాబిస్తాన్) పెద్దపల్లి మండలంలోని రాఘువాపూర్ సమీపంలో రెండు ఎకరాల స్థలం కేటాయించి దాని అభివృద్ధికి నిధులు కేటాయించడం జరిగిందని, పేద ముస్లిం సోదరుల కోసం రాజీవ్ యువ వికాసం ద్వారా వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, కాంగ్రెస్ మైనార్టీ నాయకులు, కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో ముస్లిం యువత మరియు తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి**



**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 23/ అక్షరం న్యూస్ :**

భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాజేంద్రనగర్ సర్కిల్ నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి అన్నారు. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన అమరవీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ఆశయాలను నిజం చేయడానికి యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆదివారం మైలార్ దేవ్ పల్లి డివిజన్, ఓల్డ్ కర్నూల్ రోడ్డు, శ్రీరామ్ నగర్ చౌరస్తా వద్ద షాహిద్ దివస్ కార్యక్రమాన్ని వీరమరణం పొందిన వీరులకు ఘనంగా ఆదివారం నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి కొంపల్లి జగదీష్, ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి పాల్గొని అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లాంటి మహనీయుల త్యాగాలు యువతకు మార్గదర్శకంగా నిలవాలని, దేశభక్తిని, సమాజ సేవా స్ఫూర్తిని అందరూ అలవరుచుకోవాలని ఆకాంక్షించారు.

## ఔటర్ రింగు రోడ్డుపై బీభత్సం సృష్టించిన కారు

**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 23/ అక్షరం న్యూస్ :**

నార్సింగి ఔటర్ రింగు రోడ్డుపై కారు బీభత్సం సృష్టించింది. ఈ ఘటనలో వ్యక్తి మృతి చెందాడు. మితిమీరిన వేగంతో డివైడర్ ను ఢీకొట్టడంతో పల్టీలు కొట్టుకుంటూ ఇవతల రోడ్డుపైకి దూసుకువచ్చి టాటా సఫారి కారు ను ఢీకొట్టింది. క్యాబ్ లో ప్రయాణిస్తున్న డ్రైవర్ మృతి చెందగా, టాటా సఫారి కారు లో ప్రయాణిస్తున్న 5 మందికి తీవ్ర గాయాలయ్యాయి. హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ఓవర్ స్పీడింగ్ తో ప్రమాదం జరిగినట్లు తెలిపారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి గచ్చిబౌలి వెళ్తున్న క్రమంలో ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతి చెందిన వ్యక్తి ఆనంద్ గా పోలీసులు గుర్తించారు.

## ఏసీపీని కలిసిన రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ-2025




**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 23/ అక్షరం న్యూస్ :**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మహనీయుల జయంతోత్సవాలకు సహకరించాలని రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ-2025 సభ్యులు ఏసీపీ, రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ లను కోరారు. ఈ మేరకు వారిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఏప్రిల్ 5వ తేదీన జగ్జీవన్ రామ్ జయంతి, ఏప్రిల్ 14 వ తేదీన అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ మేరకు పోలీసులను కలిసి వినతపత్రాలు అందించడం జరిగిందన్నారు. పోలీసులు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు ఎడ్లకాడి సూర్యం, పోయిల జీవన్ దాస్, దాసరి రమేష్, మంగళారం శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు పంబాల రాజు, కూచూరి నర్సింగ్ రావు, ఎడ్లకాడి చంద్ర శేఖర్ తదితరులు ఉన్నారు.

## నూతన వస్త్రా లంకరణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే షిండే

**మద్నూర్ /మార్చ్ 23(అక్షరం న్యూస్ - కామారెడ్డి )**

జుక్కల్ మాజీ బి. ఆర్. ఎస్. ఎమ్మెల్యే హన్మంత్ షిండే జుక్కల్ నియోజక వర్గంలోని పలు శుభ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆదివారం రోజున బిచ్కుంద సొసైటీ డైరెక్టర్ నాల్చార్ బాలు కుమారుల వస్త్రా అలంకారణా కార్యక్రమం లో పాల్గొన్నారు. చిన్న పిల్లలకు మాజీ ఎమ్మెల్యే షిండే ఆశీర్వాదలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వచ్చిన కార్యకర్తలతో కలిసి వారి యొక్క మనోభావాలు ఆరోగ్య క్షేమాలు తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో నియోజక వర్గం నుండి బి. ఆర్. ఎస్. పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాజభూపాల్ గౌడ్కు శుభాకాంక్షలు తెలిపిన బిజెపి సీనియర్ నాయకులు ఆడికె రాజు



**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 23/ అక్షరం న్యూస్ :**

భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి రూరల్ జిల్లా అధ్యక్షులుగా రాజభూపాల్ గౌడ్ నియమితులు కావడం ఆహ్వానించదగ్గ విషయమని ఆ పార్టీ సీనియర్ నాయకులు అడికె రాజు, అడికె మహేందర్లు అన్నారు. రంగారెడ్డి రూరల్ జిల్లా అధ్యక్షులుగా పంతంగి రాజు భూపాల్ గౌడ్ నియమితులు కావడంతో ఆదివారం ఆయనను మర్యాదపూర్వకంగా మైలార్దేవ్ పల్లి డివిజన్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా అడికె రాజు ఆధ్వర్యంలో రాజాభూపాల్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అడికె రాజు మాట్లాడుతూ.. నిరంతరం ప్రజల కోసం శ్రమించే రాజభూపాల్ గౌడ్ ను పార్టీ జిల్లా రూరల్ అధ్యక్షునిగా నియమించడం సంతోషంగా ఉందన్నారు. ఆయన సారథ్యంలో తమంత పార్టీ బలోపేతానికి శ్రమించి జిల్లాలో తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటరమణ గుప్తా, పూదూరి అంజి, భాస్కర్, మహేష్, జయరాం, అంకిత్, చింటూ రెడ్డి, ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ కాలనీ నూతన అధ్యక్షుని సన్మానించిన ఆరిఫ్



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 23/ అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని కేపిఆర్ కాలనీ అధ్యక్షులుగా ఈ గంగాధర్ రావు నియమితులు కావడంతో ఆయనకు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆరిఫ్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆరిఫ్ మాట్లాడుతూ.. కేపిఆర్ కాలనీ అధ్యక్షునిగా ఈ గంగాధర్ రావు విశిష్టంగా సేవలు అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన కాలనీ అధ్యక్షులుగా నియమితులు కావడం సంతోషంగా ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బెట్టింగ్ గేమ్స్ కు యువత దూరంగా ఉండాలి ఎస్సై దికొండ రమేష్

ఓదెల/ పెద్దపల్లి మార్చి 23



(అక్షరం న్యూస్) బెట్టింగ్ గేమ్స్ కు యువత దూరంగా ఉండాలని ఎస్సై దీకొండ రమేష్ పేర్కొన్నారు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూమండలం లోని నేటితరం యువత జలసాలకు మత్తుకు అలవాటు పడి ఈ జీగా డబ్బులు సంపాదించాలని ఆలోచనతో ప్రస్తుతం కాలంలో బెట్టింగ్ యాప్స్ ఆన్లైన్లో బెట్టింగ్స్ ఆటల వైపు మొగ్గు చూపకూడదని బెట్టింగ్ గేములు ఆడి ప్రాణాలు పోగొట్టుకున్న యువత మనం రోజు చూస్తూ ఉన్నాం దీనికి తోడు మ్యాచ్ ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ ప్రారంభం కానుండడంతో ఆన్లైన్ బెట్టింగులు ఎక్కువ జరిగే అవకాశం ఉంది దీనికి తల్లిదండ్రులు తమ పిల్లలు ఫోన్లో ఏం చేస్తున్నారనే విషయంపై దృష్టి సాధించాలని ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని బెట్టింగ్ ఆటలతో ఆర్థికంగా నష్టపోయి ఆత్మహత్యలకు పాల్పడతారని దీనితో కొన్ని కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఇలా జరగకుండా ఉండాలంటే యువత ఆన్లైన్ గేమ్స్ లకు క్రికెట్ బెట్టింగులకు దూరంగా ఉండాలని ఒకవేళ ఎవరైనా ఆన్లైన్ గేమ్స్ మరియు క్రికెట్ బెట్టింగు ఆ. డినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని లేదా100 నెంబరుకు డయల్ చేయాలని అన్నారు మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే పోలీసులకు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి వివరాలు గొప్పంగా ఉంచుతామని ఎస్సై దీకొండ రమేష్ పేర్కొన్నారు

## మార్చి 26న ఏన్కూరు మండలంలో వాటర్ షెడ్ యాత్ర.. డిఆర్డిఓ సన్యాసయ్య

**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 23 (అక్షరంన్యూస్)**

మార్చి 26న ఏన్కూరు మండలంలో వాటర్ షెడ్ యాత్ర నిర్వహించడం జరుగుతుందని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆర్. సన్యాసయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానమంత్రి కృషి సంచాయి యోజన 2.0 లో భాగంగా వాటర్ షెడ్ ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, అందులో భాగంగా మార్చి, 26న ఏన్కూరు మండలంలో ఉదయం తొమ్మిదిన్నర గంటల 30 నిమిషాలకు రాయమాధారం గ్రామంలో, మధ్యాహ్నం 1-30 గంటలకు సూర్య తండా గ్రామంలో వాటర్ షెడ్ యాత్ర ఉంటుందని తెలిపారు. వాటర్ షెడ్ యాత్ర కార్యక్రమంలో భాగంగా గ్రామంలో వాటర్ షెడ్ నిర్మాణ భూమి పూజ, మొక్కల పెంపకం, శ్రమదానం, లోకార్పణం వంటి పలు కార్యక్రమాలు ఉంటాయని డిఆర్డిఓ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కూలీలను చెట్టుకు కట్టేసి డబ్బులు డిమాండ్ చేసిన వారిపై కేసు నమోదు

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )మార్చి 23:**

మండలంలోని గోవర్ధనగిరి శివారులో ఉన్న అనకుంట చెరువులో చేపలు పడుత ఉన్నారనే నేపంతో మహేష్ ఫ్యాట్స్ అండ్ అయిల్స్ కంపెనీలో పని చేసే బీహార్ రాష్ట్రానికి చెందిన అయిదుగురు కూలీలను గోవర్ధనగిరి గ్రామానికి చెందిన కొందరు శనివారం చెట్టుకు కట్టేసిన విషయం విదితమే.. అయిల్ కంపెనీలో పని చేసే వినోద్ సహాని, బాలచందర్, విక్రమ్ కుమార్, సుకట్మాజీ, రామేశ్వర్ అనే అయిదుగురిని, చేపలు దొంగతనంగా పడుతున్నారనే కారణంతో గోవర్ధనగిరి గ్రామానికి చెందిన చెరువు గుత్తేదారులు పిట్టల అశోక్, మునిగాల మల్లేషం, దుస్స కొమురయ్య, ముప్పిడి అశోక్ చెట్టుకు కట్టేశారని అయిల్ కంపెనీ సూపర్ వైజర్ వెన్న వీరభద్ర రావు ఆదివారం పోలీసులకు పిర్యాదు చేశారు. చెట్టుకు కట్టేసి రూ.50 వేలు ఇస్తేనే కూలీలను విడిచిపెడతామని కూలీలకు సంబందించిన ముఠా మేస్త్రీని డిమాండ్ చేయగా, ముఠా మేస్త్రి మింటూ ప్రసాద్ రూ.40 వేలను మునిగాల మల్లేషంకు ఫోన్పే చేశాడు. రూ.40 వేలు పోన్పే చేశాక చెట్టుకు కజేసిన అయిదుగురు కూలీలను విడిచిపెట్టారని ఫిర్యాదులో పేర్కొన్నాడు. డబ్బులు తీసుకున్న వారిపై కేసు నమోదు. చేసిపట్ల ఎస్ఐ డి.నరేష్ తెలిపారు

## ఏనుబురా గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన యునుస్ పటేల్



**మద్నూర్ / మార్చ్ 23 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**

మద్నూర్ ఉమ్మడి మండల ఏనుబురా గ్రామంలో నూతన సిసి రోడ్డు పనులకు స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యునుస్ పటేల్, అఫ్సర్ పటేల్ సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఆదివారం రోజున ఏనుబురా గ్రామంలో 5 లక్షల నిధులు ఎమ్మెల్యే కాంతారావు ద్వారా మంజూరు కావడం తో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. గ్రామంలో అవసరము ఉన్నా చోట ఇదుగా వద్ద ప్రజలకు సౌకర్యం ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు సిసి రోడ్డు పనులు ప్రారంభించి గ్రామ ప్రజలకు సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని యునుస్ పటేల్ తెలిపారు.

## జుడియో షోరూమ్ ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 23 (అక్షరంన్యూస్)**

చుంచుపల్లి : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన జుడియో షోరూమ్ ను ఆదివారం ప్రారంభించారు. నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి, ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, ఉకంటి గోపాల్ రావు, ఆళ్ల మురళి, బానోత్ విజయబాయి తదితరులు పాల్గొన్నారు.

## ఏదులాపురం మున్సిపాలిటీలో మంత్రి పొంగులేటి పర్యటన...



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 23 (అక్షరంన్యూస్)**

ఏదులాపురం మున్సిపాలిటీ :తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఏదులాపురం మున్సిపాలిటీలో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా గుర్రాలపాడులో గుర్రాలపాడు నుంచి కోటనారాయణపురం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి, వెంకటగిరిలో వెంకటగిరి ఎస్సీ, బీసీ కాలనీ నుంచి గుదిమళ్ల వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి, గుదిమళ్లలో గుదిమళ్ల నుంచి తొర్రివాగు డొంక వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం గుదిమళ్లలో జరుగుతున్న తిరుపతమ్మ తల్లి జాతరకు హాజరయ్యారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో మంత్రి పొంగులేటిని ఘనంగా సత్కరించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఇండియా మిషన్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





**పెద్దపల్లి టౌన్ మార్చి 23 అక్షరం న్యూస్**

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన ఆర్ఆర్ గార్డెన్ లో 1999 2000 సంవత్సరంలో ఇండియా మిషన్ హైస్కూల్లో పదవ తరగతి చదువుకున్న విద్యార్థి విద్యార్థులు ఘనంగా పూర్వ విద్యార్థుల గురువుల మధ్య 25 సంవత్సరాల సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళన ఘనంగా నిర్వహించుకున్నారు పెద్దపల్లి జిల్లాలో ఇండియా మిషన్ హైస్కూల్ విద్యార్థులు టీచర్లని ఘనంగా పూలదండలు శాలువాలతో సన్మానించి వారికి మెమొంటోస్ ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆటపాటలు గురువుల మధ్య సంతోషంగా జరుపుకున్నారు

## వీహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా నిరుపేద ముస్లీం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా వ్యాల్ల హరీష్‌రెడ్డి ఫౌండేషన్ ద్వారా తస్నిమ్ భాను, జాహిద్ పాషా ఆధ్వర్యంలో గోదావరిఖని ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం 500 మంది నిరుపేద ముస్లీం కుటుంబాలకు రంజాన్ తోఫా (నిత్యావసర సరుకుల) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాళ్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ అధ్యక్షులు వ్యాళ్ళ అనసూర్యరాంరెడ్డి దంపతులు, బీఆర్ఎస్ రాష్ట్ర మైనార్టీ నాయకులు జమీలుద్దీన్ హాజరై నిరుపేద ముస్లీం కుటుంబాలకు రంజాన్ తోఫా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫౌండేష్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్‌రెడ్డి మానవతా హృదయంతో నిరుపేద ముస్లీం కుటుంబాల్లో రంజాన్ పండుగ సంతోషంగా జరుపుకోవాలని నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. హిందు, ముస్లీంలు సోదర భావంతో పండుగలు జరుపుకోవడం తెలంగాణ సంస్కృతిగా కొనసాగుతుందన్నారు. భవిష్యత్‌లో నియోజకవర్గ వ్యాప్తంగా వీహెచ్ఆర్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ చేస్తామన్నారు. వీహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరెన్నో కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్ఆర్ ఫౌండేషన్ జనరల్ సెక్రెటరీ సిగిరి రాము అలాగే మైనార్టీ నాయకులు మున్వర్,మీర్ ఫయాజ్అలీ, హస్సేన్, టిప్పు సుల్తాన్, మొయిన్, పొలాడి శ్రీనివాసరావు, వంశీకృష్ణ, కొండ సురేష్, నర్సింగారావు, కడార్ల శ్రీధర్, అన్ను, బుర్‌హాన్, అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ త్యాగం నేటి యువతకు ఎంతో స్ఫూర్తి దాయకం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

భగత్ సింగ్ 94 వ వర్ధంతిసందర్భంగా సిపిఎం నాయకులు 2వ డివిజన్ భగత్ సింగ్ కాలనీ లో భగత్ సింగ్ చిత్ర పటానికి పూలవేసి వివాలులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ కార్యదర్శి ఎం రామాచారి మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం జరుగున్న జాతీయ ఉద్యమంలో పిన్నవయసులోనే భగత్ సింగ్ పాల్గొంటూ బిన్నమైన ఆలోచన,బ్రిటిష్ వారిని ఈ దేశంనుండి పారద్రోలాలనే తెగింపు,పట్టుదల దేశప్రజల్లో ఆలోచనలు రేకెత్తంచాయి.భగత్ సింగ్ సుఖదేవ్, రాజగురువు, దేశ స్వాతంత్రం కోసం ఉరికంబాన్ని ఇన్ క్విలబ్ జిందాబాద్ అంటూ ముద్దాడిన త్యాగ మూర్తులు వారి త్యాగం నేటి యువతకు ఎంతో స్ఫూర్తి దాయకం అన్నారు.నేటి తరం వారి ఆశయాలను ముందుకు తీసుకు పోవడమే మనం వారికిచ్చే నివాళి అన్నారు. ఈ కార్య క్రమం లో.ఎం రామాచారి, గిట్ల లక్ష్మారెడ్డి,ముత్తునూరి సంపత్. నరసింహ చారి. ,. ఉపేందర్, తిరుపతి, ఆయిల రవి,మార్తా సంపత్,హలీం బెగ్,మున్నీ సారమ్మ పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేత



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 23 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం నాగపల్లి నల్ల పోచమ్మ ఆలయ పూజారి మట్ట లక్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మృతురాలి సోదరి కొమరక్కకు నెలకు సరిపడా నిత్యవసర సరుకులను గ్రామానికి చెందిన రామిని గోపాలకృష్ణ ఆదివారం అందజేశారు. గోపాలకృష్ణ సోదరుడు రమేష్ స్మారకార్థం ఒంటరిగా ఉంటున్న నిరుపేదరాలైన కొమురక్కకు నిత్యవసర సరుకులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొన్నం మణిదీప్ గౌడ్, గొల్లపల్లి నరేష్, మట్ట కుమార్, గొల్లపల్లి శ్రావణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలు ఎస్సీ లు అంటే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు చిన్నచూపు-ప్రభుత్వ విప్ అడ్లూరి



**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:**

బీసీలు ఎస్సీలు అంటే కెసిఆర్ కు చిన్న చూపు ఉందని,శాసన సభలో బి.సి రిజర్వేషన్,ఎస్సీ వర్గీకరణ బిల్లు సమయంలో ప్రధాన ప్రతిపక్ష నాయకుని హెూదాలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చి తన అభిప్రాయంవ్యక్తపరచలేదని,బి సి ,ఎస్సి లపై కెసిఆర్ కు ఉన్న చిత్తశుద్ధి ఏంటో తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంపు ఎస్సీ వర్గీకరణను చట్టసభల్లో ఆమోదించిన సందర్భంగా ఎండపల్లి మండలం రాజారంపల్లి ఎస్ ఆర్ గార్డెన్స్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి పిసిసి నాయకులకు రాష్ట్ర మంత్రులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సభకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీలు ఎస్సీలు అంటే కేసీఆర్ కు చిన్నచూపు ఉందని వర్గీకరణ బిల్లు సమయంలో ప్రధాన ప్రతిపక్ష నాయకుని హెూదాలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉండి కూడా తన అభిప్రాయం వ్యక్తపరచలేదని ఇదంతా తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంపు ఎస్సీ వర్గీకరణ చట్టసభల్లో ఆమోదించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని,గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ పోరాటం చేశారని ఈ వర్గీకరణ సాధ్యం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చట్టసభల్లో ప్రవేశపెట్టి ఆమోదించడం జరిగిందన్నారు .అలాగే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే విధంగా బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించడం వల్ల రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని అనునిత్యం చనిపోయేంతవరకు నేను ధర్మపురి నియోజకవర్గంలోనే ఉంటానని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





# అన్ని వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నాం...

### లబ్ధిదారులకు చెక్కులను అందించిన రామగుండం ఎమ్మెల్యే శ్రీ రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్





పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆధ్వర్యంలో కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు నియోజకవర్గంలోని రామగుండం, పాలకుర్తి, అంతర్గాం మండలాలకు సంబంధించిన 148 మంది కళ్యాణ లక్ష్మీ, 23 మంది షాది ముబారక్ సంబంధించినకోటి 71, 19, 836 విలువైన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే రాజ్‌లి లిఠాకూర్ మక్కాన్ సింగ్ మాట్లాడుతూ లిఅన్ని వర్గాల అభ్యున్నతి ప్ర భుత్వ ధ్యేయమని ఆయన అన్నారులిఇదే క్రమంలో రామగుండం నియోజకవర్గాన్ని ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికీ ఐదోసారి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశామని ఆయన స్పష్టం చేశార బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేరు గొప్ప ఊరు దిబ్బ లాగా తయారు చేసిన ఈ ప్రాంతాన్ని సుందరీకరణం చేసే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు.ఇదే క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సూచనలతో కోట్లాది రూపాయల నిధులను వెచ్చించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు.ప్రధానంగా ప్రభుత్వ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన వారికి ఎప్పటికప్పుడు అందిస్తున్నా మన్నారు. ఇదే క్రమంలో గోదావరిఖని పట్టణంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు.. లికొద్ది రోజుల్లోనే వ్యాపార వర్గాలకు అందుబాటులోకి వచ్చే విధంగా నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. ఓవైపు అభివృద్ధికి అడుగులు వేస్తుంటేలి... లికాలం చెల్లిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. వారికి ఇప్పటికే ప్రజలు బుద్ధి చెప్పారని, అయినప్పటికీ వారి ధోరణి మార్చుకోవడం లేదని అన్నారు. ప్రధానంగా పట్టణ వ్యాపార కేంద్రాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నా మన్నారులి.కొద్ది రోజులు ఇబ్బందులు ఉన్నప్పటికీ భవిష్యత్తులో మంచి ఫలితాలను చూస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో భాగంగా ప్రతి ఒక్కరు నేరుగా తమ సమస్యలు చెప్పుకునే వీలుగా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారుఅలాగే ప్రభుత్వ అధికారులను సైతం అలర్ట్ చేస్తున్నామని చెప్పారు. అభివృద్ధి విషయంలో ఎక్కడ వెనుకడుగు వేసే ప్రసక్తి లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారులి.

# మందకృష్ణ మాదిగ శ్రమ పలమే ఎస్సీ వర్గీకరణ చట్టం

**- మాదిగ శక్తి మంథని నియోజకవర్గం అధ్యక్షులు మేడిపల్లి మొగిలి**

**- మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చ్ 23 అక్షరం న్యూస్:**

మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల శ్రమ ఫలమే ఎస్సీ వర్గీకరణ చట్టం అసెంబ్లీలో ఏకగ్రీవ ఆమోదం పొందడం జరిగిందని ఎమ్మార్పీఎస్ అనుబంధ సంస్థ మాదిగ శక్తి మంథని డివిజన్ అధ్యక్షులు మేడిపల్లి మొగిలి అన్నారు. ఆదివారం ఎస్సీ వర్గీకరణ బిల్లు తెలంగాణ అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందిన సందర్భంగా రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలో ఎస్సీ వర్గీకరణ కృషి చేసిన ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.మందకృష్ణ మాదిగ శ్రమ ఫలితం మాదిగ అమరుల త్యాగ ఫలితమే అని సామాజిక న్యాయం ఆయన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం మందకృష్ణ మాదిగ 30 ఏళ్లుగా అనేక పోరాటాలు అడ్డంకులు నిర్బంధాలు నిందలు అరెస్టులు జైలు చివరకు ఉద్యమంలో ప్రాణ త్యాగాలు కూడా జరిగి చివరకు లక్ష్యాన్ని సాధించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల అధ్యక్షులు గద్దల కుమార్, గొల్లపల్లి రమేష్. శనిగరం వెంకటేష్. రామిండ్ల రవి. శనిగరం శంకర్ తదితరులు పాల్గొన్నారు...

## మల్లన్న ఆలయానికి భారీగా భక్తులు





**ఓదెల/పెద్దపల్లి మార్చి 23(అక్షరం న్యూస్)**

పెద్దపల్లి జిల్లాలోని అతి పవిత్రమైన శైవ క్షేత్రం ఓదెల భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయానికి ఆదివారం భక్తులు వివిధ జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు ఈ సందర్భంగా ఆలయంలో పట్నాలు బోనాలు అభిషేకాలు అర్చనలు బంగారు పోచమ్మ బద్ది పోచమ్మ తలనీలాలు కోడేలు కట్టుట నవగ్రహ పూజలు అనేక మొక్కలు చెల్లించుకున్నారు ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు అన్ని చర్యలు తీసుకున్నారు

## ఉగాది పురస్కారానికి శంకర్ గౌడ్ ఎంపిక

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చ్ 23 అక్షరం న్యూస్:**



రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన బుర్ర శంకర్ గౌడ్ ను బిట్ బిట్ డాన్స్ అకాడమీ ఉగాది పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలిపారు. ఉత్తమ గాయకుడిగా అనేక అవార్డులు అందుకున్న తనను ఉగాది పురస్కారానికి ఎంపిక చేయడం పట్ల బిట్ బిట్ డాన్స్ అకాడమీ సంస్థకు కృతజ్ఞతలు తెలియజేశారు. గత 30 సంవత్సరాల నుండి కళా రంగంలో ఉంటూ పరిసరాల పరిశుభ్రత, ఎయిడ్స్, అక్షర ఉజ్వల, సారా నిషేధం, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ కళరంగంలో అందిస్తున్న సేవలను గుర్తించి ఉగాది పురస్కారానికి ఎంపిక చేసి ఉత్తమ గాయకుడు అవార్డు అందిస్తున్నందుకు బిట్ బిట్ డ్యాన్స్ అకాడమీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఇఫ్తార్ విందులు ఎవరి కోసం.?

ఆడంబరాలు, దుబారా ఖర్చులు ఇస్లాం బోధనలు విరుద్ధం.

ఇఫ్తార్ నిధుల దుర్వినియోగంపై నిరసనలు. ముస్లిం సమాజ అభివృద్ధి కోసం మళ్లించాలి.






**సుల్తానాబాద్, అక్షరం ప్రతినిధి,23 మార్చి 2025.**
**(మహమ్మద్ యూసుఫ్ అలీ)**

ముస్లింలకు రంజాన్ మాసం అంటే ఎంతో పవిత్ర మాసం, చిన్న పెద్ద తేడా లేకుండా మొత్తం కుటుంబ సభ్యులు ఉపవాస దీక్ష లో పాల్గొంటారు. ప్రపంచవ్యాప్తంగా ముస్లిం సమాజాలు రంజాన్ పర్వదినాలను ఎంతో ఉత్సాహంగా సంతోషంగా జరుపుకుంటారు.ఆద్యాత్మికంగా మనిషి లో పశ్చాతాప భావనాలు కలుగడమే కాకుండా రోజు వారి ప్రార్థనలతో తన పాపాలను చెరిపివేయాలని అల్లాహ్‌ను క్షమాపణ కోరుకోవడం ఈ మాసపు ప్రత్యేకత. ఇది పూర్తిగా వ్యక్తిగత, ధార్మిక వ్యవహారం. ప్రతి రోజూ సూర్యోదయం కంటే ముందు నుంచి ఆహారం, నీళ్ళు లేకుండా దినమంతా పాటించిన దీక్షను సూర్యాస్తమయ సమయంలో ముగిస్తారు. దాన్నే ఇఫ్తార్ అంటారు. అంటే ఉపవాసాన్ని ముగించే కార్యక్రమాన్ని ఇఫ్తార్ అంటారు. గ్రామ / పట్టణ మసీదుల్లో తమ తమ తాహతు మేరకు తిండి పదార్థాలను తీసుకుని మసీదు కు వెళ్ళడం, అక్కడ అందరూ తీసుకు వచ్చిన తిండి పదార్థాలను కలిపి అందరూ కలిసి సూర్యాస్తమయ సమయ సంకేతం రాగానే ఖర్జూర పండ్ల తో ఉపవాస దీక్ష ను విరమించి, ఆ తర్వాత అక్కడి తిండి పదార్థాలను కొంచెం తినేసి నమాజు తర్వాత ఇండ్లకు వెళ్ళి పోతారు, అయితే దినమంతా ఎక్కడ పని చేసినా సాయంత్రం వరకు ఇంటికి రావడం, కుటుంభంతో గడపడం, పిల్లలతో మసీదుకు వెళ్ళడం రంజాన్ మాస ఆనవాయితీ. అందుకే ఉపవాస దీక్ష విరమించే సమయం లో మసీదుల్లో జనం నిండు గా ఉంటారు. ఇలా సాగుతున్న ఈ ఇఫ్తార్' లో రాజకీయం ప్రవేశించింది. మతం పేరు పై రాజకీయాలు చేసే నాయకులకు ఇదొక వేదిక లా మారింది. ముస్లిం సమాజానికి దగ్గరవ్వాలంటే ఇఫ్తార్ తో నే మొదలు పెట్టాలనే ఓ తప్పుడు సంకేతం తో ఇఫ్తార్ అసలు ఉద్దేశ్యం రాజకీకరణం తో దారి తప్పింది. ఇప్పుడు ఇదొక రాజకీయ ఇఫ్తార్ లా మారి పోయింది. గ్రామ/చిన్న చిన్న పట్టణ ప్రాంతాల్లో చోట మోటా ముస్లిం నాయకుల హంగామా ఎక్కువ. రాజకీయ నాయకులను పిలిపించడం, వారికి టోపీ పెట్టడం.పెద్ద ఎత్తున ఇఫ్తార్ విందు ను నిర్వహించడం లాంటి చేష్టల తో అసలు తమ సమాజానికి కావల్సిన విషయాలను పక్కన పెట్టారు.మన తెలంగాణ విషయానికొస్తే, 2015లో అప్పటి ముఖ్యమంత్రి కె.సి.ఆర్ దావత్-ఇ-ఇఫ్తార్ అనే పేరు తో కార్యక్రమాలు మొదలు పెట్టారు. మత సామరస్యాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమాలు ఉపయోగ పడతాయని చెప్పుకున్నారు. అదే పద్ధతి ను పాటిస్తూ నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడ అంత కంటే ఎక్కువ స్థాయి లో ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించి అందుకు బడ్జెట్ కూడ కేటాయించారు. ఇక్కడ సమస్య ఏంటంటే ఏది తప్పు, ఏది ఒప్పు, అనే విషయాన్ని ముఖ్య మంత్రి కు వివరించే సరైన ముస్లిం సమాజపు నాయకులు లేక పోవడం ముస్లిం సమాజం చేసుకున్న దౌర్భాగ్యం. నాయకులుగా చెలామని అవుతున్న వారు ఇలాంటి వృధా ఖర్చు ను ప్రేరేపిస్తున్నారే గాని వారించడం లేధు. ఆడంబరాలకు, విందు వినోదలకు, దుబారా ఖర్చు, ఇస్లాం వారిస్తుంది. రంజాన్ మాసం లో ఆకలి కడుపుతో ఉంటున్న వారి భాధను అర్థం చేసుకోవడం కూడ ఉపవాస దీక్ష లో ఒక భాగం. ఉపవాస దీక్ష లో ఉన్న పుడే ఆకలి విలువ పెద వారి బాధ స్వయంగా అనుభవించి తెల్సుకునేది. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన ఇఫ్తార్ ను ఒక దావత్ కు వేదిక లా మార్చుకోవడం, అందుకు ప్రతిఫలంగా పెద ప్రజల హక్కులను తాకట్టు పెట్టడం ముమ్మాటికి ఇస్లాం విభోదనలకు విరుద్ధమే. గతాన్ని కొంత పక్కన పెట్టి, ప్రస్తుత ముస్లిం ల ఆర్థిక సామాజిక రాజా కీయ పరిస్తితులను, వారి భాగస్వామ్యాన్ని,చూసుకుంటే ఈ సమాజమెలా వెనక్కి నెట్టి వేయ బడుతుందో అర్థం అవుతుంది. విద్యా ఉద్యోగ రంగాల్లో ముస్లింల వెనుకబాటు తనం గురించి,పెరుగుతున్న పేదరికం గురించి ప్రబుత్వాలకు తెలియ చేయాల్సిన నాయకులే ఇఫ్తార్ విందులతో దుభార ఖర్చు లను ప్రోత్సహిస్తున్నారు.70 కోట్ల వ్యయం తో జరిగే ఇఫ్తార్ విందుల తో ఒరిగేది ఏమిటో అందరికీ తెలుసు, ఈ నిధులను యువకుల స్వయం ఉపాధి కోసమో, లేక విద్యార్థుల స్కాలర్షిప్ ల కోసమే ఉపయోగిస్తే సమాజానికి ఉపయోగకరంగా ఉండేది. ఇప్పటికే సామాజిక కార్య కర్తలు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ మైనారిటీల కమిషన్ మాజీ చైర్మన్ అబిద్ రసూల్ ఖాన్, యునైటెడ్ సిటిజన్స్ ఫోరం అనే సామాజిక హక్కుల సంస్థ తో పాటు డాక్టర్ లుబ్నా సర్వత్, అన్వరుల్లా ఖాన్, సయ్యద్ ఇస్మాయిల్ వంటి ప్రముఖులు ముఖ్యమంత్రికి లేఖ రాసి, ఈ కార్యక్రమాన్ని పునఃసమీక్షిం చాలని, ఆ నిధులను మైనారిటీలు ఎదుర్కొంటున్న అసలు సమస్యల పరిష్కారానికి మళ్లించాలని కోరారు. ఇఫ్తార్ విందుల పేరిట దుబారా ఖర్చు లు చేయవద్దని ముఖ్యమంత్రి కు విన్నపాలు చేస్తున్నారు. గ్రామ పట్టణ ప్రాంతాల నుంచి ,ఇఫ్తార్ పేరిట నిదులను దుబారా ఖర్చు చేయకుండా అభివృద్ధి కోసం ఉపయోగించాలని గళం వినిపించాలి.మార్పు ఏ ఒక్కరి తో రాదు, సమిష్టిగా పోరాడాలి. అప్పుడే సాధించ గలుగుతారు. ఈ విషయాన్ని మత పెద్దలు గ్రహించి యువతకు సరైన దారి చూపాలి.

## ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ని కలిసిన కొత్త గూడ మండల కోఆర్డినేటర్ సిరిగిరి సురేష్

**మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ మార్చి 23(అక్షరం న్యూస్)**



మహబూబాబాద్ జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసరావు గారిని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించిన సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ సిరిగిరి సురేష్. ఈ సందర్భంగా రాజీవ్ యువ వికాసం పథకం లో భాగంగా కొత్తగూడ మండల నికి అదనంగా యూనిట్లు కేటాయించాలని కోరడం జరిగింది.. అందుకు ఎస్సీ కార్పొరేషన్ ఈడి శ్రీనివాసరావు గారు సానుకూలంగా స్పందించారని ప్రకటన లో తెలిపారు

## పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

**బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీ దుగ్యాల ప్రదీప్ కుమార్**



**పెద్దపల్లి టౌన్ మార్చి 23 అక్షరం న్యూస్**

గత రెండు రోజుల క్రితం శుక్రవారం సాయంత్రం ఆకస్మాత్తుగా కురిసిన వడగండ్ల వానకు పెద్దపల్లి అసెంబ్లీ పరిధి లోని జూలపల్లి పెద్దపల్లి ఎలిగేడు సుల్తానాబాద్ ఓదెల కాల్వ శ్రీరాంపూర్ మండలాలలో మొక్కజొన్న మరియు వరి పూర్తిగా దెబ్బతిని రైతులకు దుఃఖాన్ని మిగిల్చిందని వేల ఎకరాలు మొక్కజొన్న గాలివానకు పూర్తిగా పడిపోయి దెబ్బతిందని రాళ్ల వర్షం పడడంతో వరి పొలాల్లో వరి గొలుసులకు ఒక్క వరి గింజ లేకుండా రాలిపోయింది రైతులు ఆరు కాలం కష్టపడి అధికంగా పెట్టుబడి పెట్టి వరి సాగు చేస్తే పంట చేతికి అందే సమయానికి అనుకోకుండా అకాల వడగండ్ల వాన రావడం వల్ల పూర్తిగా పంట నష్టపోయి దిక్కుతోచని స్థితిలో రైతాంగం ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్నారని ఈ వడగండ్ల వాన వల్ల నష్టపోయిన రైతులకు మొక్కజొన్న మరియు వరికి ప్రతి ఎకరాకు 50 వేల చొప్పున ప్రభుత్వం వెంటనే వ్యవసాయ అధికారులతో సర్వే చేయించి నష్టపోయిన ప్రతి రైతుకు ప్రతి గుంట భూమితో సహా మొత్తం పరిశీలన చేయించిన నివేదికల ప్రకారం రైతాంగానికి తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అన్నారు లేనియెడల రైతుల పక్షాన ప్రభుత్వం మెడలు వంచైనా నష్టపరిహారం ఇచ్చేవరకు బీజేపీ తరుపున పోరాటం చేస్తాం అని అన్నారు

## రైతాంగానికి ఎకరానికి 40 వేల నష్టపరిహారం అందించాలి..

ఈదురు గాలులతో మొక్కజొన్న పంట నష్టం

– మాజీ జెడ్పిటిసి వంగళ



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, మార్చి 23 అక్షరం న్యూస్:**

ఈదురు గాలులు, వర్షంతో మండలంలోని అంకంపల్లి గ్రామంలో మొక్కజొన్న పంట నేలవాలింది వర్షానికి నేల వాలిన మొక్కజొన్న పంటలను రైతులతో కలిసి కాల్వ శ్రీరాంపూర్ మండల మాజీ జెడ్పిటిసి వంగళ తిరుపతిరెడ్డి ఆదివారం మొక్కజొన్న పంటను పరిశీలించారు నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి 40 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందించాలని కోరారు అంకంపల్లి గ్రామంలో 30 ఎకరాల వరకు మొక్కజొన్న పంట పూర్తిగా నష్టం ప్రభుత్వం గుర్తింపు ఇచ్చిన బయో సీడ్స్ మొక్కజొన్న పంటలతో రైతులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు పంట వేపుగా పెరిగి ఆశించిన దిగబడి రాలేదన్నారు బయో సీడ్స్ మొక్కజొన్న పంట పెట్టిన రైతులను ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలన్నారు

## ముస్లిం పేద కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ

**ఖమ్మం/వైరా మార్చి 23 ప్రజా పాలన :**

ముస్లిం నిరుపేదలకు రంజాన్ పండగకు కావలసిన నిత్యావసర వస్తువుల సామాగ్రిని బిఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకుడు షేక్ గౌసుద్దీన్ ఆదివారం పంపిణీ చేశారు.కారేపల్లి మండల కేంద్రంలో గల గౌస్ నివాసంలో సుమారు 152 పేద ముస్లిం కుటుంబాలకు విశ్రాంత ఉపాధ్యాయుడు,ముస్లిం కుల పెద్ద మహమ్మద్ బాబు చేతులమీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బాబు సాహెబ్ మాట్లాడుతూమహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించిన ఈ రంజాన్ మాసంలో నెల రోజులపాటు ఎంతో నియమనిష్ఠలతో ముస్లిం సోదరులు కఠిన ఉపవాస దీక్ష ఆచరించి అల్లాహ్ కృపకు పాత్రులవుతారన్నారు. క్రమశిక్షణ, దాతృత్వం,ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశమని ఆయన అన్నారు.ముస్లింలు అతిపవిత్రంగా భావించే రంజాన్ మాసంలో వారు అనేక దైవకార్యాలు చేస్తారని, ప్రతిరోజూ ఐదు సార్లు ప్రత్యేక ప్రార్థనలు జరుపుతారని,ఈ నెలలోనే అల్లా దైవదూత ద్వారా ఖురాను ఆకాశం నుంచి పంపించారని ముస్లింల నమ్మకమని వివరించారు. మనిషిలోని చెడు భావాల్ని, అధర్మాన్ని,ద్వేషాన్ని రూపు మాపుతూ మానవాళికి హితాన్ని బోధించే పండుగ రంజాన్ అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఈ మాజీ వార్డు సభ్యులు చాంద్ మియా, ఉద్యమకారుడు సోమందుల నాగరాజు ,ఖలిలుల్లా ఖాన్,సద్దాం, ఫిరోజ్, ముస్తఫా,మోసిన్, హజార్, అబ్దుల్ వాహెబ్,షేక్ ఆసిఫ్,టోహిన్ పాల్గొన్నారు.





## రైతన్నలకు అండగా ప్రభుత్వం

వడగండ్ల వానతో నష్టపోయిన రైతులు ఎవ్వరు అధైర్య పడవద్దు

వడగండ్ల వానతో నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**పెద్దపల్లి ప్రతినిధి మార్చి 23 అక్షర న్యూస్‌బీ**

పెద్దపల్లి మండలంలోని చీకురాయి, బొజన్నపేట మరియు హనుమంతునిపేట గ్రామాల్లో పర్యటించి ఆకాల వర్షాల కారణంగా నష్టపోయిన పంటలను అధికారులతో మరియు స్థానిక నాయకులతో, రైతులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ అకాల వర్షం ద్వారా పెద్దపల్లి మండలంలోని బోజన్నపేట, చీకురాయి మరియు హనుమంతునిపేట గ్రామాల రైతుల వరి, మొక్కజొన్న పంటకు నష్టం జరిగిందని తక్షణమే నష్టపోయిన రైతుల పంట పొలాలతో పాటు మొక్కజొన్నను అంచనా వేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తో పాటు వ్యవసాయ శాఖ కమిషనర్ రామ కృష్ణా రావు తో పాటు జిల్లా కలెక్టర్ తో మాట్లాడి నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు కృషి చేస్తామన్నారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న వారు రైతులు ఎప్పుడు నష్టపోయిన పట్టించుకున్న పాపాన పోలేదని ప్రస్తుతం తాము రైతుల పక్షాన నిలబడి వారిని నష్టపోకుండా కృషి చేస్తున్నామన్నారు. అలాగే రైతులందరూ చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా చర్యలు తీసుకున్నామని ప్రతి రైతు గుంట భూమి కూడా ఎండిపోకుండా నీరు అందించేందుకు తాను కృషి చేస్తానని ఎట్టి పరిస్థితిలో రైతులు తూములు కాలువ గట్లను ధ్వంసం చేసి నీరును వృధా చేయవద్దని అలా చేస్తే క్రిమినల్ కేసులు నమోదవుతాయని తప్పకుండా ప్రతి రైతుకు నీరును అందించేందుకు సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

రెండోవ డివిజన్ ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ చెక్ లను అందజేసిన

## ఎమ్మెల్యే గారికి ధన్యవాదాలు తెలిపిన మడిపెల్లి మల్లేష్



**జ్యోతి నగర్ మార్చ్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం కార్పొరేషన్ పరిధిలోని రెండోవ డివిజన్ కు చెందిన ఆడబిడ్డలకు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్ లను పంపిణీ చేశామని డివిజనల్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ తెలిపారు.ఈ సందర్భంగా మడిపెల్లి మల్లేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి కార్యక్రమం పేదింటి ఆడబిడ్డలకు ఎంతో దోహదపడుతుందని రామగుండం ఎమ్మెల్యే గా రాజ్ ఠాకూర్ విజయం సాధించిన తర్వాతఈ కార్యక్రమం 5వ సారి జరిగిందని ఈ ఐదు సార్లు కూడా మా రెండోవ డివిజన్ కు చెందిన ఆడబిడ్డలు సుమారు గా 30 మందికి కల్యాణ లక్ష్మి చెక్ లు అందుకున్నారని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మా రెండోవ డివిజన్ లబ్ధిదారుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూన్నానని మడిపెల్లి మల్లేష్ అన్నారు రెండోవ డివిజన్ పట్ల ప్రత్యేక శ్రేద్ధ చూపుతున్న గౌరవ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్న ఆదివారం రోజున రెండోవ డివిజన్ నుండి నాలుగు కళ్యాణ లక్ష్మి చెక్ లు మంజూరు చేయడం పట్ల రెండోవ డివిజన్ నుండి కళ్యాణ లక్ష్మి చెక్ లు పొందిన లబ్ధిదారులు ఆనంద వ్యక్తం చేశారని పేదవారి కళ్ళలో ఆనందం చూడడమే రాజ్ ఠాకూర్ ఆలోచనని మా డివిజన్ ప్రజలకు చెక్కులు రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని మడిపెల్లి మల్లేష్ అన్నారుకార్యక్రమంలో రామగుండం తాసిల్దార్ కుమారస్వామి గారు మరియు రెవెన్యూ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



# భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాదంపై పోరాడుదాం

**సిపిఐ(ఎం) నేతలు పోతినేని సుదర్శన్ రావు, నున్నా నాగేశ్వరరావు.**

**94వ వర్ధంతి సందర్భంగా వైరాలో భారీ బైక్ ర్యాలీ**

**ఖమ్మం/వైరా మార్చి 23**

ప్రజా పాలన : జీవితాన్ని ప్రేమిస్తాం, మరణాన్ని ప్రేమిస్తాం, మేం మరణించి ఎర్రపూల వనంలో పూలై పూస్తాం. ఉరికంబాన్ని ఎగతాళి చేస్తాం, నిప్పురవ్వల మీద నిదురిస్తాం అంటూ దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ సామ్రాజ్యవాదులపై తిరుగుబాటు చేసి 23 ఏళ్ల అతి పిన్న వయసులోనే ఉరికొయ్యను ముద్దాడిన భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాదంపై పోరాడుతామని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు.

సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల 94వ వర్ధంతి సందర్భంగా ఆదివారం వైరా పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు అధ్యక్షతన స్థానిక రింగ్ రోడ్డు సెంటర్ వద్ద జరిగిన వర్ధంతి సభలో పోతినేని సుదర్శన్ రావు, నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ "నన్ను చంపవచ్చు, కాని నా ఆలోచనలను చంపలేరు", "నా రక్తం వృథా కాదు, నా మృత్యువు వృథా కాదు, నా నెత్తురు కోనేరులో నవలోకం వికసిస్తుంది" అంటూ రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన యువ కెరటం భగత్‌సింగ్ దేశమాత విముక్తి కోసం విజయమో వీర మరణమో అంటూ స్వాతంత్ర్య ఉద్యమంలో రాజీలేని పోరాటం చేశారని కొనియాడారు. వారు ఇచ్చిన ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదం నేడు ప్రవాహంలా మారి నేటి తరాలకు చేరిందని అన్నారు. భగత్ సింగ్ భారతీయ సమాజంలో పెరుగుతున్న మతతత్వ స్వభావాన్ని విమర్శించిన నాస్తికవాదని, లౌకికతత్వం, సోషలిజం కోసం పోరాడుతున్న నేటి తరానికి భగత్ సింగ్ గొప్ప స్ఫూర్తి అని, కుల, మత తత్వాలకు వ్యతిరేకంగా చేస్తున్న పోరాటాలకు యువత కలిసి రావాలని కోరారు. అనంతరం పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంతో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, కొణిజర్ల, వైరా మండలాల కార్యదర్శులు చెరుకుమల్లి కుటుంబరావు, బాణాల శ్రీనివాసరావు, డివిజన్ నాయకులు మచ్చా మణి, తోట నాగేశ్వరావు, పారుపల్లి కృష్ణారావు, తూము సుధాకర్, గుడిమెట్ల రజిత, మాగంటి తిరుమలరావు, దొడ్డపనేని కృష్ణార్జునరావు, బోయినపల్లి శ్రీనివాసరావు, కొంగర సుధాకర్, చింతనిప్పు నరసింహారావు, అనుమోలు రామారావు, గుడిమెట్ల మోహనరావు, హరి వెంకటేశ్వరావు, మల్లెంపాటి రామారావు, బాజోజు రమణ, కిలారు శ్రీనివాసరావు, కామినేని రవి, గుమ్మా నరసింహారావు, రాచబంటి భత్తిరన్న, షేక్ నాగుల్ పాషా, మోత్కూరు వెంకటేశ్వరరావు, మేడా శరభంది, కారుమంచి జయరాజు, పారుపల్లి శ్రీనాథ్ బాబు, కురుగుంట్ల శ్రీనివాసరావు, షేక్.మజీద్ బి, షేక్.షైనాబీ, షేక్.రేహాణ తదితరులు పాల్గొన్నారు.

---

# వరి కోత యంత్రాన్ని తప్పించబోయిన యాసిడ్ ట్యాంకర్ లారీని

## వెనుక నుంచి మరో ట్యాంకర్ లారీ డీ...

### ఈ ప్రమాదంలోట్యాంకర్ నుంచి హెచ్ సి ఎల్ యాసిడ్ లీకై...

### ప్రధాన రహదారిపై యాసిడ్ పడిపోవడంతో పోగలు కమ్మి ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం...

### ప్రధాన రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి..







**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ తల్లాడ 23 (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా తల్లాడ మండలం అంబేద్కర్ నగర్ గ్రామం సమీపంలో ప్రధాన రహదారిపై నిలిచిన వరి కోత యంత్రాన్ని తప్పించబోయిన యాసిడ్ ట్యాంకర్ లారీని వెనుక నుంచి మరో ట్యాంకర్ లారీ డీ కొట్టింది. ఈ ప్రమాదంలో ట్యాంకర్ నుంచి హెచ్ సి ఎల్ యాసిడ్ లీకై ప్రధాన రహదారిపై యాసిడ్ పడిపోవడంతో పోగలు కమ్మి ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది దీంతో ప్రధాన రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి వెంటనే వాహనదారులు పోలీసులకు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు అగ్నిమాపక సిబ్బంది యాసిడ్ నుంచి వస్తున్న దట్టమైన పొగను ఆర్పే ప్రయత్నం చేశారు. యాసిడ్ లీక్ అవ్వడంతో ప్రధాన రహదారిపై దట్టమైన పొగలు కమ్ముకొని వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగించాయి... దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు దీంతో పెద్ద ప్రమాదం తప్పిందని వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు. సంఘటనా స్థలాన్ని తల్లాడ ఎస్సై కొండలరావు అగ్నిమాపక అధికారి శ్రీనివాసరావు పోలీస్ సిబ్బంది పరిశీలించి ప్రమాద సంఘటన స్థలానికి వాహన దారులను రాకుండా ట్రాఫిక్ నిలిపివేశారు.

---

# ఆన్లైన్ గేములకు యువత దూరంగా ఉండాలి

## - ఎస్సై కుశకుమార్




**మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ మార్చి 23 (అక్షరం న్యూస్)**

కొత్త గూడ మండలం లోని నేటితరం యువత జలసాలకు మత్తుకు అలవాటు పడి వీజీగా సంపాదించాలని డబ్బులు సంపాదించాలని ఆలోచనతో ప్రస్తుతం కాలంలో బెట్టింగ్ యాప్స ఆన్లైన్లో బెట్టింగ్స్ ఆటల వైపు మొగ్గ చూపుతున్నారు ఆడి ప్రాణాలు పోగొట్టుకున్న యువత మనం రోజు చూస్తూ ఉన్నాం దీనికి తోడు మ్యాచ్ ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ ప్రారంభం కానుండడంతో ఆన్లైన్ బెట్టింగులు ఎక్కువ జరిగే అవకాశం ఉంది దీనికి తల్లిదండ్రులు తమ పిల్లలు ఫోన్లో ఏం చేస్తున్నారనే విషయంపై దృష్టి సాధించాలని ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని బెట్టింగ్ ఆటలతో ఆర్థికంగా నష్టపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు దీనితో కొన్ని కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఇలా జరగకుండా ఉండాలంటే యువత ఆన్లైన్ గేమ్లకు దూరంగా ఉండాలని ఒకవేళ ఎవరైనా ఆన్లైన్ గేములు బెట్టింగు నిర్ణయించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని లేదా100 నెంబరుకు డయల్ చేయాలని అన్నారు మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే పోలీసులకు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి వివరాలు గొప్పంగా ఉంచుతామని ఎస్సై కుశకుమార్ అన్నారు

# ఐఎఫ్టియు ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**






సి పి ఐ (ఎం ఎల్ )న్యూ డెమోక్రసీ, ఐఎఫ్టీయు ఎన్టీపీసీ కార్యవర్గం ఆధ్వర్యంలో ఎన్టీపీసీ ఆటోనగర్ లోని ఐఎఫ్టీయు కార్యాలయంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించబోయే భగత్ సింగ్ ,రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి వారోత్సవాలను జయప్రదం చేయాలని ఎన్టీపీసీ ఐఎఫ్టీయు కార్యాలయం నుండి అన్నపూర్ణ కాలనీ వీదులనుండి మేడిపల్లి సెంటర్ వరకు కాగడాలు ప్రదర్శన నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయు జిల్లా నాయకులు లిబి. బుచ్చన్న,లి లిజి కుమార్,లిలి లిసి పి ఐలి లి(ఎం ఎల్)లి లిన్యూలి లిడెమోక్రసీలి జిల్లా నాయకులు లిపి స్వామి,లి పాల్గొని మాట్లాడుతూ..భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల స్ఫూర్తితో సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా,హిందూ మతోన్మదా విధానాలను తిప్పికొడుతూ, ఈ బీజేపీ ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన జాతీయ విద్యా విధానానికి - యూజీసీ నూతన నిబంధన ముసాయిదా- 2025 ను వెనక్కి తీసుకునేంత వరకు పోరాడాలని, ఒక వైపు కేంద్రం ప్రభుత్వం,మరో వైపు రాష్ట్రం ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడంలో విద్యార్థులు ముందు వరుసలో ఉండాలని,ఈ ప్రభుత్వాలు అధికారంలోకి రావడానికి ముందుగా ఇచ్చినటువంటి హామీలను అమలు చేసేంతవరకు విశ్రమించకుండా కొట్లాడాలని,ఈ రాష్ట్ర ప్రభుత్వం కొద్ది రోజుల క్రితం ఆర్ట్స్ కళాశాల ఆవరణ ఉస్మానియా యూనివర్సిటీలో ఎలాంటి ధర్నాలు,రాస్తారోకోలు, నినాదాలు ఇవ్వకూడదని సర్క్యులర్ ను జారీ చేసిన విధానన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని లేనియెడల రాష్ట్రవ్యాప్త ఉద్యమాలు మొదలవుతాయని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ ఈ నెల 23 నుండి 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించబోయే భగత్ సింగ్, రాజు గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతి వారోత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్. రాయమల్లు, జి. రాజయ్య, డి. రవి, డి. రమేష్, డి సత్యం, డి. నర్సయ్య. ఎ. రవి, యు. వసంత్, యమ్. రమేష్, జి. సురేష్,జె కె. స్వామి, వి. రమేష్ ఎస్. చందు. పాల్గొన్నారు.

---

# మంత్రి శ్రీధర్ బాబు తోనే మంథని నియోజకవర్గానికి మహర్దశ

**- అభివృద్ధి చూసి ఓర్వలేక మతిభ్రమించి మాట్లాడుతున్న పుట్ట మధుకర్**

**- మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్**

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 23 అక్షరం న్యూస్:**



మంథని నియోజకవర్గంలో మంత్రి శ్రీధర్ బాబు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కమాన్పూర్ మాజీ జడ్పిటిసి పుట్ట మధుకర్ మతిభ్రమించి మాట్లాడుతున్నాడని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ అన్నారు. ఆదివారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని స్థానిక శ్రీపాద భవన్ ఐఎన్టియుసి కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రోడ్డ బాపు, డివిజన్ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్ లతో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ

మంథని నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అన్ని రంగాల్లో అగ్రపథంలో నిలపాలన్న దృఢ లక్ష్యంతో,ముందుచూపు ప్రణాళికలతో నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి మంత్రి శ్రీధర్ బాబు అభివృద్ధి చర్యలు చేతల్లో చేసి చూపిస్తున్నారని శ్రీధర్ బాబు ని అభివృద్ధి విషయంలో విమర్శిస్తే జనం చేతిలో గుణపాఠం తప్పదు అన్నారు.

కానీ కొందరు మతిభ్రమించిన అవివేకమైన నిరక్షరాస్యులు వారి ఉనికి కోసం మంథని ప్రజలకు మాయమాటలతో మంథనికి ఎలాంటి అభివృద్ధి నిధులు రావట్లేదని మంత్రి శ్రీధర్ బాబు పై దుష్ప్రచారాలు చేయడమే విధిగా పెట్టుకున్నారని,వారి మాటలు మంథనిలో పట్టించుకునే వారు ఎవరు లేరని అన్నారు.రామగిరి మండలంలోని రామగిరి ఖిల్లా అభివృద్ధి విషయంలో నిధుల విషయంలో విమర్శించడం మధు అవివేకానికి నిదర్శనమని పది సంవత్సరాలు అధికారంలో ఉండి రామగిరి ఖిల్లా సంబంధించి అభివృద్ధి విషయంలో ఒక్కరోజు మాట్లాడని నిధులు ఇవ్వని అప్పటి టిఆర్ఎస్ అప్పటి ఎమ్మెల్యే పుట్ట మధు సమాధానం చెప్పాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీఅధికారంలోకి వచ్చిన వెంటనే రామగిరి ఖిల్లా కు జాతీయస్థాయిలో గుర్తింపు పర్యాటక అభివృద్ధి కి గతంలోనే ఐదు కోట్లు కేటాయింపు రామగిరి ఖిల్లా అభివృద్ధికి ప్రత్యేక చొరవ విదేశీ పర్యాటకులను ఆకర్షించేలా తెలంగాణలో తొలిసారిగా రోప్ వే పర్యటనకు అవకాశం అందులో ప్రతిపాదిత రోప్ వే లోరామగిరి ఖిల్లా కు అవకాశం కల్పించి అభివృద్ధికి కృషి చేశారు.మంథని ప్రజల అభివృద్దే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తూ మంథనికి కేటాయించిన నిధుల గురించి వివరించారు. చిన్న కాలేశ్వరానికి 2000 కోట్లకు పైగా ,మంథని పట్టణం రింగురోడ్డుకు 130 కోట్లు, మంథని గోదావరి నదిపై వంతెన నిర్మాణానికి 120 కోట్లు, కాలేశ్వరంలో పర్యాటక అభివృద్ధికి 115 కోట్లు,మంథని గంగాపురి నుండి ఓడేడు వరకు 60 కోట్లతో డబుల్ రోడ్డు ,50 కోట్లతో మంథనిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు,ఓడేడు బ్రిడ్జికి 41 కోట్లు, ఖమ్మంపల్లి నుండి ఓడేడు వరకు 30 కోట్లు ,5 కోట్లతో మాస్టర్ ప్లాన్ తో రామగిరికి పర్యాటక సిరి, ఎల్ మడుగు ఎకో పార్క్ అభివృద్ధికి 2 కోట్లు, గోదావరి నది తీరంలో గౌతమేశ్వర ఘాట్ తీరానికి 2 కోట్లు, ఇంకా ఇలాగే చెప్పుకుంటూ పోతే మంథనికే మంజూరైన సీసీ రోడ్లు అంతర్గత రోడ్లకు మంజూరైన నిధుల వరదల లెక్క చెప్తే నీ తల ఎక్కడ పెట్టుకుంటావ్ మతి లేని మధుకర్ అని అన్నారు. ఇంకా ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో నిధులను అహర్నిశలు మంథని ప్రజల కోసం తీసుకువచ్చే శ్రీధర్ బాబు పై పిచ్చి మాటలు మాట్లాడితే మతిభ్రమించిన నిన్ను మంథని ప్రజలు మరో మారు ఓటుతో తప్పక బుద్ధి చెప్పి,మంథని నుండి ప్రజలే తరిమి కొడతారని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు కాటం సత్యం. ఉమ్మడి కమాన్పూర్ మండలం మాజీ ఎంపీపీలు. కోరుకుప్పుల నీరజా తులసి రామ్ గౌడ్, ఆరెల్లిదేవక్క కొమురయ్య గౌడ్. మాజీ జెడ్పిటిసిలు ఎల్లె శశిరేఖ రామ్మూర్తి. ఉమ్మడి ముత్తారం మండలం జడ్పిటిసి సభ్యులు మైదం భారతి వరప్రసాద్. సీనియర్ నాయకులు వనం రామచంద్రరావు. మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి. మాజీ సర్పంచ్ లు తీగల సమ్మయ్య. ఎరుకల బాబురావు. దేవుని రజిత శ్రీనివాస్. బీసీ సెల్ మండల అధ్యక్షుడు బండారి సదానందం. రైతు సంఘం నాయకులు ఉడుత శంకర్. మచ్చ కుర్తి శ్రీనివాసు. యూత్ కాంగ్రెస్ నాయకులు మట్ట రాజ్ కుమార్ భోగే ప్రకాష్. మోత్కూరి నవీన్. బంక్ మల్లేష్. గుగులోతుల ప్రవీణ్. రాంనగర్ చక్రి. బంకు సంపత్. బూడిద రాజేందర్. బుజ్జన్న నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

---

# రామగుండం నియోజకవర్గ ముస్లింలకు ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 23 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

అందరూ బాగుండాలి అందరితో పాటు మనము బాగుండాలి అని లిరామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. ఆదివారంరామగుండం నియోజకవర్గం గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి పక్కన ఉన్న అహలె హదీస్ ఈద్గా లో రంజాన్ పండుగ పురస్కరించుకొని ప్రభుత్వం తరపున ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు గౌరవ శ్రీ రాజ్ ఠాగూర్ పాల్గొన్నారుముస్లిం పెద్దలతో కలిసి ప్రార్థనలు చేశారు.మత పెద్దలకు పండ్లను తినిపించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారురెండు కోట్లతో ముస్లిం మైనారిటీ కమ్యూనిటీ హాల్ ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ గారురామగుండం నియోజకవర్గం లో ఉన్న ప్రతి ఒక్క కభ్రస్థాన్ మరియు ఈద్గా ను అభివృద్ధి కోసం 8 కోట్లు కేటాయించామని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు.ప్రతిరోజు ఉపవాసం చేస్తూ అల్లాను కొలుస్తున్న మైనారిటీ సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మైనారిటీ సోదరులకు బడ్జెట్లో పెద్ద ఎత్తున నిధులను కేటాయించాం.రాబోయే కాలంలో మైనారిటీలలో పేదలకు ఇండ్లు



కనీస సౌకర్యాలను కల్పించే విధంగా ముందుకు పోతాము.రామగుండం నియోజకవర్గంలోని, పెద్దపల్లి జిల్లా వాసులందరికీ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో తాసిల్దార్ కుమారస్వామి రామగుండం నియోజవర్గం మస్జిద్ కమిటీ పెద్దలు మైనారిటీ కుటుంబ సభ్యులు ముస్లిం మత పెద్దలు కాంగ్రెస్ పార్టీ



సీనియర్ నాయకులు తాజా మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ చౌరస్తాలో గొయ్యిలో దిగబడ్డ వ్యాన్

## సంవత్సర కాలంగా అలాగే ఉంటున్న గొయ్యి

-గొయ్యిని పుడ్చకుండా ఇంకెన్ని సంవత్సరాలు -అలాగే ఉంచుతారు అని అంటున్న చొప్పదండి ప్రజలు
-పన్నులు వసూలు మీద వున్న శ్రద్ధ గొయ్యిని పూడ్చటంలో లేదంటున్న చొప్పదండి పట్టణ ప్రజలు
-మరి సెంట్రల్ లైటింగ్ పనులలో భాగంగానే ఈ గొయ్యిని పుడుచుతారా
-ఒకవేళ సెంట్రల్ లైటింగ్ పనులు అలాగే ఆగిపోతే -ఈ గొయ్యిని మరమ్మతు, పుడ్చకుండా
-ఇలానే ఉంచుతారా అని అంటున్న చొప్పదండి పట్టణ ప్రజలు -23 జూన్ 2024 లోనే అక్షరం దినపత్రికలో ఈ గొయ్యి గూర్చి వచ్చిన కథనం
-మాకేదీ కనిపించదు అన్నట్లు వ్యవహారిస్తున్న చొప్పదండి మున్సిపల్ యంత్రాంగం






చొప్పదండి/ కరీంనగర్,మార్చి 23 (అక్షరం న్యూస్) ఆదివారం రోజున చొప్పదండి పట్టణం లోని ఎన్టీఆర్ చౌరస్తాలో ప్రమాదకరంగా వున్న గొయ్యిలో వ్యాన్ దిగబడి పోయింది. అదృష్టవశాత్తు ఆ సమయం లో ఆ ప్రదేశం లో ఎవరూ లేకపోవటం అదేవిదంగా ఒకవేళ ఆ సమయం లో అక్కడ ఎవరైనా వుండి ఆ వ్యాన్ పక్కకు ఒరిగినట్లు అయితే పెద్ద ప్రమాదం జరిగి ఉండేది. కానీ ఆదివారం కావటంతో ప్రజలు ఎక్కువగా లేకపోవటం, అలా జరగపోవటంతో పెద్ద ప్రమాదం నుంచి తప్పించుకున్నట్టు అయింది. ఈయొక్క గొయ్యి సంవత్సర కాలంగా అలాగే ఉంటున్నది. అయితే గొయ్యిని పుడ్చకుండా ఇంకెన్ని సంవత్సరాలు అలాగే ఉంచు తారు అని చొప్పదండి ప్రజలు అంటున్నారు. చొప్పదండి మున్సిపల్ యంత్రాంగం కి పన్నులు వసూలు మీద వున్న శ్రద్ధ గొయ్యిని పూడ్చటంలో లేదని చొప్పదండి పట్టణ ప్రజలు అంటు న్నారు. మరి సెంట్రల్ లైటింగ్ పనులలో భాగంగానే ఈ గొయ్యిని పుడుచుతారా లేక ఇప్పుడు ప్రమాదం జరిగింది కాబట్టి ఇప్పుడయినా ఈ గొయ్యిని శాశ్వతంగా పూడ్చుతారా అని చొప్పదండి పట్టణం లోని ప్రజలు, అలాగే వాహనదారులు విమర్శిస్తున్నారు. ఒకవేళ సెంట్రల్ లైటింగ్ పనులు అలాగే ఆగిపోతే ఈ గొయ్యిని మరమ్మతు, అలాగే గొయ్యిని పుడ్చకుండా ఇలానే ఉంచుతారా అని అంటున్న చొప్పదండి పట్టణ ఎద్దేవా చేస్తున్నారు. గత సంవత్సరము 23 జూన్ 2024 లోనే అక్షరం దినపత్రికలో ఈ గొయ్యి గూర్చి వచ్చిన కథనం వచ్చింది. కానీ చొప్పదండి మున్సిపాలిటీలో అధికారులు మాకేదీ కనిపించదు అన్నట్లు చొప్పదండి మున్సిపల్ యంత్రాంగం వారు వ్యవహారి స్తున్నారు. ఇప్పటిక యి నా ఈయొక్క గొయ్యిని శాశ్వతంగా మరమ్మతు చేసి వాహనదారులకు ప్రమాదంల నుండి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాంతారావు



మద్నూర్ /మార్చ్ 23 (అక్షరం న్యూస్ -కామారెడ్డి ) కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజక వర్గంలోని మద్నూర్ బిచ్కుంద, జుక్కల్ డో%శీ%గ్లీ మండలాలకు చెందిన ముస్లిం సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్నటువంటి ఇఫ్తార్ విందు కార్యక్రమం బిచ్కుంద కేంద్రంలోని క్లాసిక్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఇఫ్తార్ విందు కార్యక్రమం లో ఉపవాసం లో ఉన్నటువంటి ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో ఇఫ్తార్ విందు కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు పాల్గొన్నారు. సాయంత్రం 6 గంటల తరువాత ప్రత్యక ప్రార్థనలు నిర్వహించి ఇఫ్తార్ పార్టీ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇచ్చినటువంటి ఇఫ్తార్ విందు కార్యక్రమం ఒక పెండ్లి వేడుకలాగా జనాలతో ఏర్పడ్డది. ఇఫ్తార్ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే కాంతారావు కు ముస్లిం మత పెద్దలు మైరుమా (శాలువా ) తలకు టోపీ పెట్టి వారికి గౌరవించడం జరిగింది. ఎమ్మెల్యే కాంతారావు తో ఫోటోలు దిగటానికి ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు పోటలకు తెగ ఎగబడ్డారు. ఎమ్మెల్యే కాంతారావు ఇఫ్తార్ విందుకు వచ్చిన ప్రతి ఒక్క ముస్లిం సోదరునికి దెగ్గర నుండి పలికారించి వారి యొక్క ఆరోగ్య క్షేమాలు, రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకలు అందుతున్నాయా లేదా అనీ తెలుసుకోవడం జరిగింది. కార్యక్రమం లో ఎమ్మెల్యే కాంతారావు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు కఠినమైన ఉపవాసులు ఉండి దైవ భక్తిని చాటుకోవడం గొప్పవరం అనీ తెలిపారు. రంజాన్ మాసం లో ఐదు పూటలు నమాజులు, ఖురాన్ కంఠస్తం, నీతి నిజాయితీకి ఏ విధంగా ఉంటారో మిగతా 11 నెలలు కూడా అదే దైవ భక్తి కల్పించుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం లో అన్ని వర్గాల వారు కలిసి మెలిసి భిన్నత్వంలో ఏకత్వం ఉన్నటువంటి విషయాన్నీ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల వారికి సమూచిత స్థానం కల్పించి ప్రాధాన్యత కల్పిస్తున్న విషయాన్నీ తెలిపారు. ఇఫ్తార్ పార్టీలో పాల్గొన ముస్లిం, హిందూ సోదరులు అన్నదమ్ములగా కలిసి మెలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మద్నూర్, బిచ్కుంద, జుక్కల్, డో%శీ%గ్లీ మండలాల ముస్లిం సోదరులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ శ్రేణులంతా కదిలిరావాలి..

### జై సంవిధాన్.. జిల్లా సదస్సులో

### ఖమ్మం ఎంపీ రామసహాయం రఘూరాం రెడ్డి




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 23 (అక్షరంన్యూస్)
కొత్తగుడెం: దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదకర పరిస్థితిలో ఉందని, రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా కలిసి రావాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం కొత్తగూడెంలోని కెసిఓఏ క్లబ్ లో జరిగిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ జిల్లాస్థాయి సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తున్న రాజ్యాంగాన్ని పూర్తిగా తొలగించాలని బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని తెలిపారు. ఆనాడు స్వాతంత్రం తెచ్చింది కాంగ్రెస్సే అని, ఈనాడు రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత కూడా కాంగ్రెస్ పై ఉందని.. కాంగ్రెస్ కార్యకర్తలంతా సైనికుల్లా పోరాడుదామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో..:ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఆళ్ళ మురళి, కొప్పుల చంద్రశేఖర్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు చీకటి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రసూన ప్రైవేట్ ఆసుపత్రి లో

### లిఫ్ట్ అదుపు తప్పి స్ట్రెచర్ పైనే మహిళ మృతి..









ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 23 (అక్షరంన్యూస్)
ఖమ్మం పట్టణం లో వైరా రోడ్ నందు గల ప్రసూన ప్రైవేట్ ఆసుపత్రి నందు అపరేషన్ చేసిన సట్టు సరోజని (62)అనే రోగిని అపరేషన్ థియేటర్ నుండి ఐసియూ కు లిఫ్ట్ ద్వారా తరలించే సమయం లో లిఫ్ట్ అదుపు తప్పి స్ట్రెచర్ పైనే ప్రాణాలు విడిచిన మహిళ అనే విషయం పై ప్రాథమిక విచారణ నిమిత్తం డిప్యూటీ డిఎం ఎచ్ఓ డాక్టర్ సైదులును ఆదేశించాగా, వెంటనే డాక్టర్ సైదులు తమ సిబ్బంది తో ఆసుపత్రి కి చేరుకొని విచారణ చేపట్టి ఆసుపత్రి డాక్టర్ ను అడిగి తెలుసుకొని సాంకేతిక లోపంతో లిఫ్ట్ అదుపు తప్పి ప్రమాదానికి గురి అయినట్లు గుర్తించి, అట్టి విషయం ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారికి నివేదించారు. అనంతరం ఆసుపత్రి కి లిఫ్ట్ యొక్క స్థితిగతులు, కంపెనీ వివరాలు, ఎన్ని సంవత్సరాలనుండి వాడుతున్నారు. ఇంతకుముందు ఏవైనా సమస్యలు ఉన్నాయా అనే విషయాలను పూర్తి నివేదిక సమర్పించాలని ఆసుపత్రి కి నోటీసు పంపించారు. పూర్తి నివేదిక వచ్చిన తదుపరి ఆసుపత్రి యాజమాన్యం నిర్లక్ష్యం అయితే చట్ట ప్రకారం చర్యలుంటాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి తెలిపారు.

# ఆర్యవైశ్యులు అన్ని రంగాలలో రాణించాలి





జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )మార్చి 23 : ఆర్యవైశ్యులు అన్ని రంగాలలో రాణించాలని, ఆర్యవైశ్యులకు అన్ని రాజకీయ పార్టీలుసముచిత స్థానం కల్పించాలని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాలువ సుజాత అన్నారు. మండల కేంద్రంలోని ఎల్బీబి పంక్షన్ హాల్లో ఆదివారం జరిగిన ఆర్యవైశ్య మహాసభ నూతన మండల కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమానికి కాలువ సుజాత ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆర్యవైశ్యులు రాజకీయ రంగంలో రాణించాలంటే అన్ని రాజకీయ పార్టీలు ఆర్యవైశ్యులకు పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలలో సముచిత స్థానం కల్పించాలని అన్నారు. అంతకు ముందు ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడిగా కన్నాయిపల్లి గ్రామానికి చెందిన తుమ్మల సోమేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా బచ్చు శ్రీనివాస్, కోశాధికారిగా పోకల ప్రసాద్ చేత జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు గంగిశెట్టి ప్రమోద్ కుమార్ ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం అధ్యక్షురాలు ఉప్పల శారద, కూరెల్లి పెద్దఉపేందర్, బచ్చు చిరంజీవులు, పడకంటి రవిందర్, సరాబు అంజనేయులు, అయితా జయరాములు, శ్యాంశెట్టి శంకరయ్య, పోకల శివకుమార్, గండె వీరయ్య, వెంకటరమణ, శ్రీనివాస్, లింగయ్య, గండె రవి. నాగన్న, గండె లిరిల్ కుమార్, ఓరుగంటి శంకర్ లింగం, కందుకూరి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన..

### తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ తల్లాడ 23 (అక్షరంన్యూస్)
తల్లాడ మండలం గూడూరు (వెంగన్నపేట) గ్రామానికి చెందిన అనుమోలు వంశీకృష్ణ శుభ రజిత కుమారుడు దేవాన్ష్ పుట్టినరోజు వేడుకకు, సివిక్ష అన్నప్రాసన కార్యక్రమం గూడూరు గ్రామంలో వారి స్వగ్రామం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై చిన్నారులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్, కాపా మహేష్, భూక్య అంజయ్య, బుద్ధిసాగర్ అనుమోలు, దుగ్గి దేవర రవీంద్ర, ఇస్నేపల్లి వెంకటేశ్వర్లు, షేక్ జమాల్ , తాళ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన..

### రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్,తుమ్మల యుగంధర్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/తల్లాడ 23 (అక్షరంన్యూస్)
తల్లాడ మండల పరిధిలోని ఆర్.బి గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన బీసీ సంఘాల ఆధ్వర్యంలో పాలాభిషేకం కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యువజన నాయకులు తుమ్మల యుగేందర్ అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా అసెంబ్లీలో బీసీలకు గాను 42% రిజర్వేషన్లు అమలు చేసిన ప్రజా ప్రభుత్వానికి ప్రత్యేక అభినందనలు మరియు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ మేనిఫెస్టో లో ప్రవేశపెట్టిన విధంగా పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి స్థానిక సంస్థలు గెలిపే లక్ష్యంగా చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ పునః ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న...


### ఇల్లందు ఎమ్మెల్యే కోరం, ఏపూరి, మల్లి బాబు యాదవ్




ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 23 (అక్షరంన్యూస్)
కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామంలో ని ఎస్టీ కోయ గుంపు కాలనీలో ముత్యాలమ్మ పునప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్, షేక్ ఫతే మహమ్మద్,డిసిసిబి డైరెక్టర్, మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ ను గ్రామస్తులు సాదరంగా ఆహ్వానించి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని శాంతి కొరకు గ్రామ దేవత ముత్యాలమ్మను పున:ప్రతిష్టం చేసుకోవడం గ్రామస్తుల అదృష్టమని, గ్రామంలో సుఖశాంతులు పాడిపంటలు అభివృద్ధి చెందాలని అన్నారు. గ్రామంలో ప్రతి ఇంటి నుండి బోనాలు తెచ్చి గ్రామ దేవతకు చెల్లించి తదనంతరం జరిగిన హెూమం, లక్ష్మీ పూజ గుమ్మడికాయ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపూరి మధుసూదన్ ఏపూరి పెద్దబాబు, బానోతు నరసింహ నాయక్ శీలం పుల్లయ్య కోడెం సులోచన, మాజీ ఎంపీపీ జరపల లక్ష్మణ్, బానోతు చింటూ పోట్ల శ్రీకాంత్, మదార్, సుమన్ నిర్వాహకులు పటేల్ ఈసం కోటయ్య, దొర. గుంపెనపల్లి రామకృష్ణ, బొర్రా వెంకటేశ్వర్లు, కురసం కొండయ్య గోగుల బుచ్చి రాములు, ఈసం హనుమంతరావు, తెల్లబోయిన వెంకటేశ్వర్లు బొర్ర నాగేంద్రబాబు, తదితర గ్రామస్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్ర అథ్లెటిక్స్ చంపియన్షిప్ లో 5

### - పతకాలు గెలుపొందిన భద్రాద్రి జిల్లా అథ్లెట్లు ...



భద్రాద్రి కొత్తగుడెం జిల్లా, మార్చి 23 (అక్షరంన్యూస్)
తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ,కొల్లూర్ ,గౌడియం స్పోర్ట్స్ స్కూలు లో నిన్న ముగిసిన రాష్ట్ర అథ్లెటిక్స్ పోటిలలో బద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెట్లు 20 మంది ఫల్గుని 5 పతకాలు గేలుపొందారని ఇందులో 1 బంగరు పతకాలు , 2 రజిత పతకాలు , 2 కాంశ్య పతకాలు ఉన్నాయని , భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ తెలిపారు .ఈ సందర్భముగా జిల్లా క్రీడల అధికారి ఎం.పరంధామ రెడ్డి ,జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టరు జి .యుగంధర్ రెడ్డి కార్యదర్శి రాజెందర్ ప్రసాద్ లు ,రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరి కె.సారంగపాణి , జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాదా కృష్ణ , విజేతలను మరియు కోచ్ లు పి .నాగేందర్ ,మల్లికార్జున్ ,గిరిప్రసాద్ ,జి .కృష్ణ ,జె.నాగరాజు లను అభినందించారు. విజేతల వివరాలు ..కొత్తగూడెం కు చెందిన జరుపుల దీక్షిత్ 100 మీటర్ల పరుగుపందెం లో బంగరు పతకము ,మాలోత్ సిందు 100 మీటర్ల పరుగుపందెం లో రజిత పతకం ,డి .లోకేశ్ 100 మీటర్ల పరుగుపందెం లో కాంశ్య పతకం అంకంపాలెం కు చెందిన ఎం .కృష్ణవేణి జవెలిన్ త్రో లో కాంశ్య పతకం ,దమ్మపేట కు చెందిన బి .దుర్గ 400 మీటర్ల పరుగుపందెం లో కాంశ్య పతకం గేలుపొందారని తెలిపారు .





# అష్ట లక్ష్మీ యాగం పరిసమాప్తం



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం మార్చి 13/ అక్షరం న్యూస్ : లోక కల్యాణం కోసం ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రాచలం సమీప ఆంధ్రా అల్లూరి జిల్లా యటపాక మండలం ఉష్ణ గుండాల సమీపంలో ఈ నెల 12 న అంకురార్పణ తో ప్రారంభమైన శ్రీ అష్టలక్ష్మి యాగం ఆదివారం మహా కుంభ ప్రోక్షణతో ఘనంగా ముగిసింది.శనివారం మధ్యాహ్నం మహా పూర్ణాహుతి అనంతరం రాత్రి శ్రీ లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణం నిర్వహించారు. పీఠాధిపతి పీతాంబర%శీ% రఘునాధా చార్య స్వామి పర్యవేక్షణలో యజ్ఞ బ్రహ్మ రఘుపుంగవ ఆచార్య, రుత్వికులు కళ్యాణ తంతు వైభవంగా నిర్వహించగా భక్తులు కనులారా వీక్షించి తరించారు.ఇలావుంటే స్వామి,అమ్మవార్ల కళ్యాణోత్సవంలో పలువురు ప్రముఖులతో పాటు పుష్ప చిత్రం లో నటించిన కల్పలత తో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.అలాగే ఆదివారం మహా కుంభ ప్రోక్షణ కార్యక్రమం జరిగింది.వేద మంత్ర సహిత జలాన్ని పీఠాధిపతి రఘునాథ ఆచార్య భక్తులపై చల్లి అశీర్వదించారు. చివరి రోజు జరిగిన ఈ కార్యక్రమంలో యటపాక తహసీల్దార్ సుబ్బారావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. ముఖ్యంగా అష్ట లక్ష్మీ యాగ జయప్రదానికి కృషి చేసిన అందరికీ మంగళాశాసనాలు చేసిన స్వామీజీ ఆలయ నిర్మాణానికి ఇదే విధంగా సహకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా యాగం జరిగిన అన్ని రోజులూ పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో యాగ కమిటీ సభ్యులు. గాదె మాధవరెడ్డి.. భాస్కర్ రావు.. లక్ష్మణరావు.. కంభంపాటి సురేష్.. రామ్ రెడ్డి రాజేందర్.. జగన్నాథరాజు.. అష్టలక్ష్మి వైభవ దీపిక కమిటీ మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు తెలియజేశారు

# భారత ప్రజల హృదయాల్లో భగత్ సింగ్,రాజగురు, సుఖదేవ్ లు శాశ్వతంగా నిలిచిపోతారు.

**పి డి యస్ యూ డివిజన్ అధ్యక్షులు కార్యదర్శులు మునిగేలా శివ ప్రశాంత్ ద%శీ%డుగుల రామ్ చరణ్**




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మార్చి 23/ అక్షరం న్యూస్ : భగత్ సింగ్,రాజగురు, సుఖదేవులు తమ నిండు ప్రాణాలను అర్పించి భారత ఉపఖండాన్ని ప్రభావితం చేసిన భారత విప్లవ వీరుల స్ఫూర్తితో సామ్రాజ్యవాదానికి, హిందూ మతోన్మాధ ఫాసిజానికి,కులతత్వానికి, పెట్టుబడిదారి విధానానికి వ్యతిరేకంగా లౌకికవాదం, సోషలిజం కోసం పోరాటాన్ని కొనసాగించాలని పి డి యస్ యూ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు ద%శీ%డుగుల రామ్ చరణ్ , డివిజన్ కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్ అన్నారు.ఆదివారం భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా పి డి యస్ యూ, ఆధ్వర్యంలో భద్రాచలం జూనియర్ కళాశాల గ్రౌండ్ దగ్గర భగత్ సింగ్ విగ్రహానికి డివిజన్ అధ్యక్షుడు, కార్యదర్శి లు పూలమాల వేసి భగత్ సింగ్, రాజగురు సుఖదేవ్ ల కు నివాళులు అర్పించారు. అనంతరం అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ స్వతంత్ర సమరానికి భగత్ సింగ్ ఒక స్ఫూర్తి చిహ్నమని భగత్ సింగ్ ఆయన సహచరులు రాజ గురు సుఖదేవుల జీవితంలో అసాధారణమైన త్యాగ నిరతితో ప్రాణాలర్పించారని కొని ఆడారు. సామ్రాజ్యవాదం పై రాజీ పడకుండా మతతత్వాన్ని, కులతత్వాన్ని తుదికంటా వ్యతిరేకించి, బూర్జువా, భూస్వాముల పాలనను గట్టిగా తిరస్కరించి భారత సమాజానికి ఏకైక ప్రత్యామ్నాయమైన మార్క్సిజం పట్ల,సోషలిజం పట్ల దృఢమైన విశ్వాసాన్ని కలిగిన భగత్ సింగ్ లాంటి మహా మేధావిని దేశం కోల్పోవడం దురదృష్టకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భగత్ సింగ్ ను ప్రభావితం చేసిన గధర్ వీరులు,జలియన్ వాలాబాగ్ లాంటి దుర్ఘటనల ప్రేరణతో అతి చిన్న వయసులోనే సాహసం, దేశభక్తి, నైతిక విలువల పట్ల కట్టుబాటుతో ముందుకొచ్చిన భగత్ సింగ్ అతని సహచరుల పేర్లు భారత ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నాటుక పోతాయని అన్నారు. నా ఏకైక లక్ష్యం నా దేశం దాస్య సంకెలాల నుండి బయటపడడం,నేను కోరుకున్నది ఒక్కటే స్వాతంత్రం నా ఏకైక కళ అంటూ నాకు ఒకటి కంటే ఎక్కువ జన్మలు లభిస్తే ప్రతి జన్మలోను నా దేశం కోసం త్యాగం చేస్తానని ప్రకటించిన కర్తార్ సింగ్ శరభ చేసిన త్యాగం వరసలోనే భగత్ సింగ్ ప్రయాణించాడని తెలిపారు.

భారత స్వతంత్ర సంగ్రామంలో వందలాదిగా ఉద్భవించిన సాయుధ విప్లవ వీరులలో భగత్ సింగ్,రాజగురు, సుఖదేవ్ లు ప్రత్యేకతను సొంతం చేసుకున్నారని, భారతదేశం ఎదుర్కొంటున్న సమస్య లను మార్క్సిజాన్ని జోడించి తమ ప్రత్యేకతను చాటుకున్నారని తెలిపారు. నేడు భారతదేశం హిందుత్వ ఫాసిజం తో ప్రత్యేకమైన పరిస్థితిని ఎదుర్కొంటుందని భగత్ సింగ్ అతని సహచరులు రాజగురు,సుఖ దేవ్ లు ఏ విధంగా అయితే మతాన్ని పూర్తిగా వ్యక్తిగతమని ప్రకటించి మతాన్ని అన్ని స్థాయిల్లో తీవ్రంగా వ్యతిరేకించి మతం విషయంలో రాజీ పడిని శత్రువుల్లా వ్యవహరించారో నేడు భారత విద్యార్థి, యువకులు వారి స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందని అన్నారు. నేడు దేశంలో ఒకే జాతి ఒకే మతం ఒకే భాష అంటు ఫెడరల్ సూత్రాలకు వ్యతిరేకంగా బిజెపి పాలన కొనసాగిస్తుందని అందులో భాగంగానే పార్లమెంట్ అభిప్రాయాలను సైతం లెక్కచేయకుండా నూతన జాతీయ విద్యా విధానం అమలు చేయడం కోసం స్కిల్ ఇండియా పేరుతో బలవంతంగా ఆమోదించుకొని ప్రభుత్వ విద్యను బలిపీఠంపై ఎక్కిస్తుంది. యూనివర్సిటీల నూతన ముసాయిదాను తీసుకొచ్చి విశ్వవిద్యాలయాలలో పరిశోధక విద్యార్థులపై, ప్రజాస్వామ్య విలువలపై దాడి చేస్తుంది. దేశంలో కోట్లాదిమంది విద్యార్థి యువకులను కంపెనీ యాజమాన్యాలకు బానిసలను అందించే విధంగా విద్యా వ్యవస్థ మార్చబోతుంది. బిజెపి అనుసరించే విధానాలపై నేటి విద్యార్థి యువకులు భగత్ సింగ్ రాజగురు,సుఖదేవుల స్ఫూర్తితో ప్రశ్నించి వ్యవస్థ మార్పు కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# సంవత్సరము పైగా గొయ్యిని పూడ్చని వైనం

- మొద్దు నిద్రలో చొప్పదండి మున్సిపాలిటీ యంత్రాంగం
- ఎన్టీఆర్ చౌరస్తా లో సంవత్సరము పైగా
- ప్రమాధకరంగా గొయ్యి
- ఇంత నిర్లక్ష్యం ఏమిటి అని అంటున్న చొప్పదండి పట్టణ ప్రజలు
- ఎన్టీఆర్ చౌరస్తా నుంచి బాలుర ఉన్నత పాఠశాల వైపు వెళ్లే రోడ్డు మధ్యలో గొయ్యి
- చొప్పదండి లోనే ప్రధాన వాణిజ్య కూడలి, షాపింగ్ కి వెళ్లే సెంటర్
- వెళ్లే దారిలోనే ఏర్పడ్డ గొయ్యి
- సెంట్రల్ లైటింగ్ పనులు అయ్యే వరకు ఈ గొయ్యి కూడా అలానే ఉంచుతారా అని అంటున్న చొప్పదండి పట్టణ ప్రజలు




చొప్పదండి /కరీంనగర్,మార్చి 23 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణం లోని ఎన్టీఆర్ చౌరస్తా లో గొయ్యి సంవత్సరముపై నుండి ప్రమాధకరం గా వుంది. ఈ గొయ్యిని మరమ్మతు చేయటంలో చొప్పదండి మున్సిపల్ యంత్రాంగం మొద్దు నిద్రలో వుంది.

చొప్పదండి పట్టణం లో ఆగిపోయిన సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి అయ్యే వరకు ఈ యొక్క గొయ్యి మరమ్మతును ఇలాగే ఉంచుతారా అని చొప్పదండి పట్టణ ప్రజలు అంటున్నారు.

ఎన్టీఆర్ చౌరస్తా నుంచి బాలుర ఉన్నత పాఠశాల వైపు, షాపింగ్, బట్టల దుకాణం లకి వెళ్లే దారిలో దారికి మధ్యలో గొయ్యి ఏర్పడి ప్రమాదకరం గా తయారు అయ్యింది. ఈ యొక్క గొయ్యి ఏర్పడిన దారి నుంచే చొప్పదండి పట్టణ ప్రజలు కొందరు పట్టణంలోని తమ నివాసాలకి వెళ్తుంటారు. అలాగే చొప్పదండి పట్టణం తో పాటు మండలం లోని ప్రజలు షాపింగ్ కి కూడా ఈ దారి గుండానే వెళ్తుంటారు. చొప్పదండి పట్టణం లో అన్ని వస్త్ర దుకాణం లు ఇక్కడే వున్నాయి, ఈ దారి గుండానే వెళ్లాల్సి ఉంటుంది. ఈయొక్క గొయ్యి రోడ్డుకి మధ్యలో ఉండి రహదారి కి, రవాణా కి అడ్డుగా రోడ్డు మధ్యలో వుంది. అయితే ఈయొక్క గొయ్యి వద్ద ఒక బారికేడ్ బోర్డుని గొయ్యి వద్ద వుంచినారు. నిత్యం ఎన్నో వాహనాలు ఈ దారి గుండానే వెళ్తుంటాయి.ఇటువంటి రహదారిలో గొయ్యి ఏర్పడితే ఇప్పటికి గొయ్యి ని పూడ్చకపోవటం ఏమిటని ప్రజలు అంటున్నారు. వాహనదారులు ఈయొక్కగొయ్యి వద్ద ఉంచిన బోర్డుని చూడకుండా వస్తే మాత్రం ప్రమాదం కి గురి అయ్యి గాయాలు అయ్యే అవకాశం వుంది. అసలు ఈ గొయ్యి ఎలా ఏర్పడింది, డ్రైనేజి వలన ఏర్పడిందా లేక మంచినీటి పైప్ లైన్ తవ్వకం వలన ఏర్పడిందో,ఒక వేళ ఈ గొయ్యి ఎలా ఏర్పడినా కూడా ఈ గొయ్యిని పూడ్చవల్సిన భాధ్యత మున్సిపాలిటీ పై ఉందని పట్టణ ప్రజలు అంటున్నారు.

# మూడు రోజుల్లో మాడవీధుల కు సంబంధించి స్థల సేకరణ ప్రక్రియ పూర్తి చేస్తాం..

- శ్రీరామనవమి రోజున ముఖ్యమంత్రి చేతుల మీదుగా మాడవీధుల పనుల విస్తరణ పనులకు ప్రారంభోత్సవం.
- భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి..
- శ్రీరామనవమి ఏర్పాట్లపై సమీక్షా సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మార్చి 23/ అక్షరం న్యూస్ : ఏప్రిల్ 6 మరియు 7 తేదీలలో జరుగు శ్రీరామనవమి మరియు మహా పట్టాభిషేకానికి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలనిరాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం భద్రాచలం ఆర్డీవో కార్యాలయంలో శ్రీరామనవమి మరియు పట్టాభిషేకం ఏర్పాట్ల పై మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీరామనవమి ఏర్పాట్లకు వివిధ శాఖల ద్వారా చేపడుతున్న పనులు మరియు తీసుకుంటున్న చర్యలను మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయంతో పనిచేసి శ్రీరామనవమికి విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎండ వేడి అధికంగా ఉన్నందువలన భక్తులకు శ్రీరామనవమి పందిరిలో పాటు గుడి పరిసర ప్రాంతాలు చుట్టూ త్రాగునీటి ఏర్పాటు మరియు మజ్జిగ ప్యాకెట్లు భక్తులు కు అందించాలని ఆదేశించారు. నిరంతరం విద్యుత్ సరఫరా జరిగేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. వైద్య శాఖ సిబ్బంది అవసరమైన మందులు మరియు అంబులెన్స్ ల ను సిద్ధంగా ఉంచాలని అవసరమైతే వేరే జిల్లాల నుండి అదనంగా సిబ్బందిని డిప్యూటేషన్ పై తీసుకోవాలని ఆదేశించారు. వైద్య శాఖ లో అనుభవజ్ఞులైన సిపిఆర్ నిపుణులను నియమించాలని ఆదేశించారు. అగ్నిమాపక సిబ్బంది అవసరమైన ఫైర్ ఇంజన్లను సిద్ధం చేసుకోవాలన్నారు. ఎక్సైజ్ అధికారులు ఉత్సవాల సమయంలో మద్యం షాపులు మూసి వేయించాలని ఆదేశించారు.ఈసారి శ్రీరామనవమి వేడుకలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతారని దానికి తగినట్లుగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శ్రీరామనవమి వేడుకలకు ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి హాజరవుతారని మంత్రి తెలిపారు. మూడు రోజుల్లో మాడవీధుల విస్తరణకు అవసరమైన స్థల సమీకరణకు డబ్బులు చెల్లించి, శ్రీరామనవమి రోజున ముఖ్యమంత్రి చేతుల మీద గా మాడవీధుల విస్తరణ పనులు ప్రారంభోత్సవ కార్యక్రమం చేపడతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ఐటీడీఏ పీవో రాహుల్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన,ఆర్డీవో దామోదర్ రావు మరియు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎంపి బలరాం నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మార్చి 23/ అక్షరం న్యూస్ : మండలంలో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి విచ్చేసినటువంటి మహబూబాబాద్ పార్లమెంట్ గౌరవ సభ్యులు పోరిక బలరాం నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు. ఎంపీని కలిసిన వారిలో..మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరేళ్ళ నరేష్, మాజీ గ్రంథాలయ చైర్మన్ బోగల శ్రీనివాసరెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ జిందా ,భూక్య రంగా , ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్ , యూత్ కాంగ్రెస్ నాయకులు ధనకొండ ప్రసన్న ,అన్నెం రామ్ రెడ్డి , రాస మల్ల రాము తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రులు తుమ్మల , కొండా సురేఖ



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 23 (అక్షరంన్యూస్)

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి శ్రీరామనవమి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ని ఆహ్వానించిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మరియు భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం అర్చకులు, అధికారులు భద్రాద్రి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు కొండా సురేఖ తో కలిసి ఆవిష్కరించారు.

# డబల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రారంభించిన రెవెన్యూ మరియు గృహ నిర్మాణ, సమాచార శాఖ మాత్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ మార్చి 23/ అక్షరం న్యూస్ : శ్రీ సీతారామచంద్ర స్వామి కొలువై ఉన్న భద్రాచలంలో ప్రతి పేద కుటుంబం సొంతింటి కల నెరవేరడానికి ప్రతి ఒక్క బహు పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు కట్టించి వారి కలను సాకారం చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ, సమాచార శాఖ మాత్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం నాడు భద్రాచలంలోని ఏఎంసీ కాలనీలో అసంపూర్తిగా 117 ఉన్న ఇండ్లను ఏడు కోట్ల 36 లక్షల 50 వేల రూపాయలతో పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేయించి, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు బలరాం నాయకతో కలిసి ప్రారంభించి, లబ్ధిదారులకు అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం లబ్ధిదారులకు అందించిన ఇండ్లకు అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పించి అందించడం జరిగిందని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేద కుటుంబాలను గుర్తించి 2004 నుండి 2014 వరకు 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టించిన ఘనత మా ప్రభుత్వానికే దక్కుతుందని, గత పది సంవత్సరాల కాలంలో ఇల్లు కట్టించిన అసంపూర్తిగా వదిలివేయడంతో మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను నెరవేర్చడానికి 1, 56 వేల ఇండ్లు



అసంపూర్తిగా ఉండడంతో 96, ఇండ్లను పూర్తి చేసి అందించడం జరిగిందని, ఇంకా కొన్ని ఇండ్లు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేయించి పూర్తిస్థాయిలో నిర్మించి లబ్ధిదారులకు అందజేస్తామని, ప్రతి పేద వాళ్లకు న్యాయం చేయడానికి మా ప్రభుత్వం ముందు ఉంటుందని అన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3,5000 ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టడానికి పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్నామని, అందుకు తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి 387 కోట్ల రూపాయలు శాంక్షన్ చేశారని, ఉగాది లోపు ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. మిగిలిన నాలుగు సంవత్సరాల కాలంలో ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి 20 లక్షల ఇండ్లు లక్ష్యంగా పెట్టుకున్నామని, దశలవారీగా అందరికీ ఇండ్లు నిర్మించి ఇస్తామని అన్నారు. మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో ప్రతి నిరుపేద గిరిజన కుటుంబానికి తప్పనిసరిగా పక్కా ఇండ్లు నిర్మించి ఇస్తామని, శ్రీ సీతారామ చంద్రుడు ఆశీస్సులతో తప్పనిసరిగా ఈ నియోజకవర్గానికి అభివృద్ధి దిశగా తీసుకుపోతామని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, సీఈవో నాగలక్ష్మి, డి ఆర్ డి ఓ విద్యాచందన, డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్ మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు ఐటీడీఏ యూనిట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐటీడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మార్చి 23/ అక్షరం న్యూస్ : అంతరించిపోతున్న ఆదివాసి గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు కట్టుబాట్లు ఖండంతరాలకు తెలిసే విధంగా ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియంను పర్యాటకులకు కనువిందు కలిగేలా ముస్తాబు చేయడం చాలా సంతోషంగా ఉందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ, సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం నాడు ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను ఆయన సందర్శించి మ్యూజియంలో చిత్రీకరించిన గిరిజనులకు సంబంధించిన పెయింటింగ్ చిత్రాలను మ్యూజియం బయట ఉన్న పాతకాలపు ఇండ్లను సెల్ఫీ పాయింటును మరియు పాతకాలపు ఆభరణాలను కల్చర్ కు సంబంధించిన ప్రతి వస్తువును ఆయన తిలకించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన మ్యూజియంను సందర్శించగానే నా చిన్ననాటి రోజులు గుర్తుకు వస్తున్నాయని, పాతకాలపు ఆదివాసి గిరిజనులకు సంబంధించిన కట్టుబొట్టు గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు కళ్లకు కట్టినట్లు ప్రతీది పెయింటింగ్ రూపంలో చిత్రీకరణ రూపంలో సహజంగా అమర్చడం చాలా బాగుందని, మ్యూజియంలోని అన్ని పెయింటింగ్ చిత్రాలు సహజంగా ఉన్నట్లు చిత్రీకరించడం పాత తరం గిరిజనుల సంస్కృతికి అద్దం పట్టినట్లు ఉందని, నేటితరం గిరిజన యువతి యువకులు గిరిజనులకు సంబంధించిన ఆచార వ్యవహారాలు అంతరించిపోకుండా అవగాహన కల్పించుకొని ఆచరించేలా మ్యూజియంలో సర్వసుందరంగా తీర్చిదిద్దారని, చిన్నారులకు ఆటవిడుపుగా క్రీడా ప్రాంగణం యువకులకు బాక్స్ క్రికెట్, సరదాగా బోటింగ్ చేయడానికి చెరువును నిర్మించడం కూడా మ్యూజియానికి అందం చేకూరిందని, ఇంత అందంగా మ్యూజియంలో ముస్తాబు చేసిన అధికారులను అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు. తప్పనిసరిగా శ్రీరామనవమి తెలంగాణ ముఖ్యమంత్రి వర్యుల చేత ప్రారంభించడానికి ప్రయత్నాలు చేస్తామని అన్నారు. అనంతరం మ్యూజియం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్లు ఆయన సెల్ఫీ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, సీఈవో నాగలక్ష్మి, డి ఆర్ డి ఓ విద్యాచందన, డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్ మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు ఐటీడీఏ యూనిట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# .కోటి 40 లక్షల రూపాయలతో కొత్తగా నిర్మాణం చేపట్టిన డంపింగ్ యార్డ్ ను మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ తో కలిసి ప్రారంభించిన పొంగిలేటి



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మార్చి 23/ అక్షరం న్యూస్ : సీతారామచంద్ర స్వామి కొలువై ఉన్న భద్రాచలంలో ఎక్కడపడితే అక్కడ చెత్త పడ వేయకుండా డంపింగ్ యార్డ్ లోనే వేసే విధంగా సంబంధిత అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించి వాటి ద్వారా ఇటికలు తయారు చేయడం వలన గ్రామ పంచాయతీకి ఆదాయం సమకూరుతుందని రెవెన్యూ మరియు గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం నాడు మనబోతుల చెరువు దగ్గర కోటి 40 లక్షల రూపాయలతో కొత్తగా నిర్మాణం చేపట్టిన డంపింగ్ యార్డ్ ను మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ తో కలిసి ఆయన ప్రారంభించారు. డంపింగ్ యార్డ్ లోని చెత్త సేకరణకు సంబంధించిన పరికరాలు మరియు చెత్తను గ్రైండింగ్ చేసే మిషన్ ను ఆయన ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి కొలువై ఉన్న భద్రాచలానికి ఇతర రాష్ట్రాల నుండే కాక వివిధ జిల్లాల నుండి ప్రతిరోజు భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని అటువంటి దేవస్థానం ఉన్న మన భద్రాచలం ఎప్పుడు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడవలసిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని అన్నారు. ప్రతిరోజు గ్రామపంచాయతీ అధికారులు ఉదయం, సాయంత్రం తప్పనిసరిగా వార్డుల్లో తిరిగి చెత్తని ఏ విధంగా సేకరిస్తున్నది అధికారులు



పరిశీలిస్తూ ఉండాలని, ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన చెత్త అత్యధిక శాతం పేరుకుపోయే అవకాశం ఉండి దోమలు ప్రబలి భక్తులకు మరియు ప్రజలకు అంటువ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున, చెత్త తో పాటు వార్డులలోని డ్రైనేజీలలోని పుడికను కూడా తొలగిస్తూ ఉండాలని, డంపింగ్ యార్డ్ కు తరలించిన పొడి చెత్త ప్రతిరోజు రీసైకిలింగ్ చేయాలని, గ్రామపంచాయతీ పరిధిలో తడి చెత్త పొడి చెత్త సేకరణ విషయంలో సిబ్బంది అలసత్వం వహించకుండా ప్రతిరోజు సేకరించే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, శ్రీరామనవమి దగ్గర పడుతున్నందున గ్రామ పంచాయతీకి సంబంధించిన మిగిలి పోయిన పనులు ఏమైనా ఉంటే పూర్తి చేయాలని, శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకం కు వచ్చే భక్తులకు మాత్రం ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చెత్త సేకరణ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, సీఈవో నాగలక్ష్మి, డి ఆర్ డి ఓ విద్యాచందన, డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్ మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు ఐటీడీఏ యూనిట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూ యువకేంద్రము -నవతరం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో "షహీద్ దివస్"




చొప్పదండి /కరీంనగర్,మార్చి 23 (అక్షరం న్యూస్)

నెహ్రూయువ కేంద్రము -నవతరం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో చొప్పదండి పట్టణంలోని శ్రీ చైతన్య కాలేజ్ లో "షహీద్ దివస్" భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ అమరత్వాన్ని గుర్తుచేసుకుంటూ వీరి జీవితం యువతకు స్ఫూర్తిదాయకం దేశం కోసం నవ్వుతూ ఉరికంభం ఎక్కి నాకు నా దేశమే ముఖ్యమని చాటి చెప్పిన వీరికి ఘన నివాళు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణ ,నవతరం యూత్ ప్రెసిడెంట్ జాగిరి సాయిగణేష్ ,యువజన సంఘం నాయకులు చల్ల అనూష్ ,కొత్త అఖిల్ ఏబీవీపీ కరీంనగర్ ఎస్ఎఫ్డీ కన్వీనర్ మునిగంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ హాస్పిటల్ వారి ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

- అమిరిశెట్టి కిషన్ స్మారక చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన
- ఉచిత వైద్య శిభిరం



చొప్పదండి / కరీంనగర్, మార్చి 23 (అక్షరం న్యూస్)

చొప్పదండి పట్టణంలోని శ్రీకృష్ణ హాస్పిటల్ లో అమిరి శెట్టి కిషన్ స్మారక చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. శ్రీకృష్ణ హాస్పిటల్ వైద్యులు ఈ వైద్య శిభిరంలో సుమారు 300 మంది ప్రజలకు వైద్య పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. డాక్టర్ నరేందర్ -సాయిని విద్య ల ఆధ్వర్యంలో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. విద్యారంగంలో విశిష్ట సేవలను అందించి ఎందరో విద్యార్థులకు విద్యా గ్రంధాన్ని అందించిన అమిరిశెట్టి కిషన్ జ్ఞాపకార్థం సామాజిక సేవా కార్యక్రమాలను చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గట్టు నరేష్,డాక్టర్ కార్తీక్, ప్రముఖ విద్యావేత్త పుస్తక రచయిత అమిరిశెట్టి వసంత తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన వేడుకలో పాల్గొన్న టిజీ ఐడిసి చైర్మెన్ మువ్వా



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 23( అక్షరంన్యూస్)

సత్తుపల్లి : లక్ష్మీప్రసన్న ఫంక్షన్ హాల్ లో మేడా రఘు మరియు మణి దంపతుల ఆహ్వానం మేరకు, వారి కుమారుడి, కుమార్తె నూతన వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొని ఆశీర్వదించినటిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా విజయబాబు కాంగ్రెస్ నాయకులు, పొంగులేటి, మువ్వా గారి అభిమానులు పాల్గొన్నారు.

## 2014-2016 బ్యాచ్ ఇంటర్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



చొప్పదండి /కరీంనగర్, మార్చి 23 (అక్షరం న్యూస్)

చొప్పదండి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో 2014-16 ఇంటర్ చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలు గుర్తు చేసుకొని సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు చెప్పిన అప్పటి ఉపాధ్యాయులు ఐలయ్య, రాజమౌళి, శరత్ లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పిట్టల నాగరాజు ఆర్మీ, పెద్ది శ్రీను, కళ్యాణ్, రాజశేఖర్, మహేష్, ప్రమోద్ శ్రీధర్ లు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులు....

### కొత్తగూడెం లో సుమారు మూడు వేల మంది ముస్లిం సోదరులతో ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి..

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మార్చ్ 23/ అక్షరం న్యూస్ - పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మతసామరస్యానికి ప్రతీక అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెం క్లబ్ లో మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గ ముస్లిం సోదరులకు ఆదివారం ఇఫ్తార్ విందుని ఇచ్చారు. ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్, మువ్వ విజయబాబు, టీపీసీసీ అధికార ప్రతినిధులు పొత్నం ప్రమోద్, రవళి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, కోనేరు సత్యనారాయణ, నాగేంద్ర త్రివేది, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, నాయకులు పెదబాబు, తదితరులు ఇఫ్తార్ దావత్ లో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. సుమారు 3000 మందికి పైగా ముస్లిం సోదరులు, మత పెద్దలు ఈ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి, ఎంపీ ఆర్ఆర్ఆర్ మాట్లాడుతు ముస్లిం సోదరులు రంజాన్ మాస ఉపవాసాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. రంజాన్ పండుగ వారి జీవితాలలో సుఖసంతోషాలను నింపాలని ఆ అల్లాహ్ ను కోరుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, మైనారిటీ జిల్లా సెక్రటరీ ఎండి గౌస్, రైల్వే బోర్డ్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్స్ మసూద్, తలుగు అనిల్, బాలిశెట్టి సుందర్ రాజ్, పోస్ట్ ఆఫీస్ వాసు, కనుకుంట్ల శ్రీను, జనసమతి ప్రసాద్, ఆర్టీఏ బాదర్ల జోషి, టెలికం బోర్డ్ సభ్యులు బోదాసు కనకరాజు, నాయకులు పూనెం శ్రీను, మాధవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గుత్తా వెంకటేశ్వరరావు కి ఘన నివాళులు అర్పించిన టిజీ ఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 24 (అక్షరంన్యూస్)

వేంసూరు: లచ్చన్న గూడెం గ్రామానికి చెందిన గుత్తా వెంకటేశ్వరరావు గారి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించిన టిజీ ఐడిసి చైర్మెన్ మువ్వా విజయబాబు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## కాటేపల్లి కిరణ్ గారి మొక్కు చెల్లింపు వేడుకలో పాల్గోన్న టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి,27 (అక్షరంన్యూస్)

పాల్వంచ: కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు, పొంగులేటి మరియు మువ్వా అభిమాని అయిన కాటేపల్లి కిరణ్ పెద్దమ్మ తల్లి దగ్గర మొక్కు చెల్లించుకుంటున్న సందర్భంగా, ఆ వేడుకలో పాల్గోన్న టిజీ ఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు , డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి మరియు మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో 'జై బాపు, జై భీమ్, జై సంవిదాన్' సదస్సు..

### కార్యక్రమానికి హాజరై..ఖమ్మం ఎంపీ రామసహాయం, టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు




ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 23 (అక్షరంన్యూస్)

కొత్తగూడెం: డీసీసీ కార్యాలయం లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ సదస్సు కార్యక్రమం లో టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా విజయబాబు , ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి , ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య , పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అటవి శాఖ చైర్మన్ పోదెం వీరయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ఈ సదస్సు లో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి, టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా మాట్లాడుతూ రాజ్యాంగం వ్యవస్థలను కాపాడాల్సిన అవసరం మన మీద ఉన్నది, బిజెపి నాయకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తూ, రాజకీయాల కోసం, వారి స్వార్థ ప్రయోజనాల కోసం కాలరాస్తున్నారు అని,

దీనిని పరిరక్షించుకోవాల్సిన అవసరం మన పై ఉన్నది అని తెలియజేశారు.

## ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాసం సందర్బంగా ఇఫ్తార్ విందు అందించిన మంత్రి పొంగులేటి, ఖమ్మ ఎంపీ రామసహాయం టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 23 (అక్షరంన్యూస్)

కొత్తగూడెం: ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు అందించి, ముస్లిం సోదరులతో కలిసి ప్రార్ధన లో పాల్గోని, ముందుగా పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియచేసిన తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి , టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా విజయబాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోనేరు చిన్ని . ఈ కార్యక్రమం లో ముస్లిం సోదరులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.



## స్వాతంత్రోద్యమ ప్రచండ బానుడు భగత్ సింగ్..

- భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం.
- సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు
- సిపిఎం ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో భారీ కాగడాల ప్రదర్శన...
- భగత్ సింగ్ అమరహే నినాదంతో మారుమోగిన ఖమ్మం నగర విధులు...




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 23 (అక్షరంన్యూస్)

ఖమ్మం: స్వాతంత్రోద్యమ ప్రచండ బానుడు భగత్ సింగ్ అన్ని, రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన భగత్ సింగ్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. స్థానిక ఆదివారం నాడు సిపిఎం ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 94 వ వర్ధంతి సందర్భంగా ఖమ్మం నగర పరిధిలోని చర్చి కాంపౌండ్ నుండి భగత్ సింగ్ విగ్రహం వరకు కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమరవీరులకు జోహార్లు అంటూ నినాదాలు చేస్తూ నగరంలో యువకులు ప్రదర్శనలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ అధ్యక్షత జరిగిన సభా కార్యక్రమంలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, భారతదేశ విముక్తి కోసం, స్వేచ్ఛా స్వాతంత్ర్యం కోసం తమ విలువైన ప్రాణాలను భారత జాతికి అంకితం ఇచ్చారన్నారు. ఉరితాడును ముద్దాడి అమరులయ్యారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల స్ఫూర్తితో యువత యువజన పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బీజేపీ భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో నుంచి పూర్తిగా తొలగించడం కోసం కంకణం కట్టుకుందన్నారు. గల్లీస్థాయిలో కూడా త్యాగాలు చేయనివాళ్లను ఢిల్లీ స్థాయిలో బూటకం ప్రచారం చేస్తున్నారన్నారు. భగత్ సింగ్ లాంటివారి చరిత్రలను ప్రచారం చేయడానికి పాలక ప్రభుత్వాలు జంకుతున్నట్లు చెప్పారు. దేశం లో రోజురోజుకీ మతోన్మాదం, నయ ఫాసిజం పెరుగుతుంది అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగ సమస్య పరిష్కరించడంలో విఫలం అయ్యాయన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక యువత పెడదారి పడుతున్నారన్నారు. సమానత్వం, సమ సమాజ కోసం జరుగుతున్న పోరాటంలో యువత కీలక పాత్ర పోషించాలన్నారు. సామ్రాజ్యవాదానికి, పెట్టుబడిదారీ విధానానికి, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా స్వేచ్ఛా, స్వాతంత్ర్యం కోసం దోపిడీ, పీడన లేని నూతన వ్యవస్థ కోసం యువతీ యువకులు తిరుగుబాటుకి సిద్దం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుల యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాస్,

జిల్లా కమిటీ సభ్యులు ఏంఏ జబ్బార్, షేక్ మీరా సాహెబ్, ఎస్.నవీన్ రెడ్డి, మెరుగుసత్యనారాయణ, పి రమ్య, నందిపాటి మనోహర్, తాళ్లపల్లి కృష్ణ, ప్రముఖ వైద్యులు భారవి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్, డివిజన్ నాయకులు వజినే పల్లి శ్రీనివాస్, పత్తిపాక నాగ సులోచన, భూక్యా శ్రీనివాస్ రావు, షేక్ నాగుల మీరా, బోడపట్ల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప, మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గోన్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

### బీరప్ప, మల్లన్న స్వామిని దర్శించుకున్న రాజేంద్రనగర్ బీ ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జి కార్తీక్ రెడ్డి



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 23/ అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీ పరిధిలో బీరప్ప, మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవానికి హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ హాజరయ్యారు. ఈ మేరకు ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన బీరప్ప మల్లన్న స్వాములను దర్శించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం దత్తాత్రేయను ఆలయ కమిటీ శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ.. స్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. కళ్యాణ మహోత్సవానికి తాను హాజరు కావడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, మణికొండ కురుమ సంఘం మాజీ అధ్యక్షులు, బుద్ధోలు శ్రీరాములు, మణికొండ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారం ధూళిపాళ, గుట్ట మీది నరేందర్, వివిధ రాజకీయ పార్టీ నాయకులు స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్స్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అడ్వైజరీ బోర్డు చైర్మన్గా రేగూరి ఏకగ్రీవం..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 23 (అక్షరంన్యూస్)




ఉమ్మడి ఖమ్మం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం ఖమ్మం జిల్లా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ వి 106%ఖ% ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఖమ్మం స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో రామ మందిరంలో 2024 అడ్వైజరి బోర్డు చైర్మన్వివన్ . డైమండ్ స్టార్ కెసిజిఎఫ్ కడవెండి శ్రీనివాస్ గారి అధ్యక్షతన అడ్వసరీ బోర్డు మీటింగ్ ఏర్పాటు చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో వివన్. గోల్డెన్ స్టార్ కెసిజిఎఫ్ శ్రేయోభిలాషి వాసవి ప్రదాత రేగూరి హనుమంతరావు ని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వివన్. సౌభాగ్య సేవా సంకల్ప సిద్ధ వెంకట సూర్యప్రకాశరావు ఉమ్మడి ఖమ్మం జిల్లా గవర్నర్ వివన్ . కొత్త వెంకటేశ్వరరావు వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ వివన్. దోసపాటి వెంకటేశ్వరరావు వివన్. పోలిశెట్టి శ్రీ శివ కుమార్, వివన్ యర్రం సుజాత వివన్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు మరొక ఇంటర్నేషనల్ ఆఫీసర్ వివన్ చిదిరాల లింగయ్య ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు జిల్లా కార్యవర్గం మరియు ఇంటర్నేషనల్ ఆఫీసర్స్ రేగూరికి శుభాకాంక్షలు తెలియజేశారు రేగురి హనుమంతరావు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాని ఇంటర్నేషనల్ లో ముందంజలో ఉంచుతానని జిల్లాలో ఉన్నటువంటి ఆల్ ఆఫీసర్స్ ని లీడర్షిని ఓకే తాటిపై ఉంచుతూ సోదర భావంతో అందరినీ కలుపుకొని సేవా కార్యక్రమాలు చేస్తామని, ఈ అవకాశం ఇచ్చిన జిల్లా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్కు ముఖ్యఅతిథిగారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రజా పోరాటాలకు సిద్ధంగా ఉండాలి ...

### .బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 23 (అక్షరంన్యూస్)

బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మండల పర్యటనలో భాగంగా మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో..బీజేపీ సీనియర్ నాయకులు భువనాసి దుర్గరావు గారి ఇంటి వద్ద బీజేపీ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా బీజేపీ అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు గారు పాల్గొన్నారు.. ఈ సమావేశం లో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ..మండలంలోని ప్రజల సమస్యల పరిష్కారానికి బీజేపీ నాయకులు పోరాడి త్వరలో జరగబోయే సర్పంచ్ ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలవాలి అని అన్నారు... మండల కేంద్రంలో %ాచీజు చీూ×ాచీ ు ాచీజు జూాజుజు×ాచీ% పై అవగాహనా సధస్సులు నిర్వహించాలి మరియు కేంద్ర ప్రభుత్వ పధకాలు మండల కేంద్రంలో అర్హులైన లబ్దిదారులకు అందేలా బూత్ అధ్యక్షులు పనిచెయ్యాలి అని అన్నారు.. నేలకొండపల్లి మండల కమిటీ సభ్యులు నూతన జిల్లా అధ్యక్షులను నేల్లూరి కోటేశ్వరరావును సన్మానించడం జరిగింది..బిజెపి మండల కమిటీ వారు జిల్లా అధ్యక్షుల వారిని జిల్లా కమిటీలో మండల నాయకులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరేరు.. ఈ సమావేశం లో కుసంపూడి రవీందర్ అనంత ఉపేందర్ గౌడ్ భువనాశి దుర్గారావు మన్నే క్రిష్ణయ్య, మహిళా మోర్చా అధ్యక్షురాలు కందరబోయిన వెంకటరమణ, అల్లి. భూలక్ష్మి, సురేపల్లి జ్ఞానరాత్నం, గెల్లా చక్రపాణి, ఎలిగేటి గిరి, తేజవత్ నాగరాజు, తోగటి నాగచారి, కందరబోయిన గోపి.దుద్దుకూరు కార్తీక్ సుదర్శన్ మిశ్రా బెనర్జీ నాని రాఘవ రవీందర్ యుగేందర్ జొన్నలగడ్డ ఇస్లావత్ నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు



# చిత్రోదయం

## రెండు ఆటలు బన్నీవే.. అట్లీ ప్లాన్ మామూలుగా లేదు..



అల్లు అర్జున్ అట్లీ కాంబినేషన్‌లో ఓ సినిమా తెరకెక్కనున్న సంగతి తెలిసిందే! త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన రానుంది. ప్రస్తుతం అల్లు అర్జున్ దుబాయ్‌లో ఉన్నారు. అక్కడ కథా చర్చలు జరుపుతున్నారని ఫిల్మ్‌నగర్ టాక్. త్వరలోనే బన్నీ ఇండియాకు తిరిగి వస్తారు. వచ్చాక అఫీషియల్‌గా ఈ సినిమాకు సంబంధించిన అప్‌డేట్ కానుందని తెలిసింది. అయితే విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం ఈ సినిమాలో బన్నీది డ్యూయల్ రోల్ అని తెలుస్తోంది. ఓ పాత్రలో పూర్తిగా నెగిటీవ్ షేడ్స్ ఉంటాయట. దాదాపుగా విలన్‌కు సమానమైన పాత్ర అని తెలుస్తోంది. ఈ సినిమాలో హీరో, విలన్ రెండూ బన్నీనే అట. ఈ తరహా పాత్ర చేయడం స్టార్‌లకు ఓ రకంగా ఛాలెంజ్ అనే చెప్పాలి. పుష్పలో కూడా బన్నీ పాత్రలో కొంత నెగిటీవ్ షేడ్ ఉంటుంది. అయితే ఆ పాత్రకు బన్నీ పెద్దగా కష్టించాల్సిన అవసరం లేదని తెలుస్తుంది. తదుపరి త్రివిక్రమ్‌తో బన్నీ ఓ సినిమా చేయాల్సి ఉంది. ప్రస్తుతం త్రివిక్రమ్ ఆ కథపై కసరతులు చేస్తున్నారు. బన్నీ దుబాయ్ నుంచి తిరిగొ వచ్చాక.. బన్నీ తదుపరి చిత్రంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## నెక్ట్స్ లెవల్లో గ్లింప్స్..

**చొక్కాలు చింపుకోవడం ఖాయమట**



ఈనెల 27న గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్ పుట్టినరోజు. ఈ సందర్భంగా చరణ్ కొత్త సినిమాకు సంబంధించిన గ్లింప్స్ విడుదల చ్టేసందుకు చిత్రబృందం సిద్ధమవుతోంది. రామ్ చరణ్, బుచ్చిబాబు సారా కలయికలో ఆర్‌సీ16 తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటి దాకా ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ కూడా బయటకు రాలేదు. చరణ్ పుట్టిన రోజు సందర్భంగా గ్లింప్స్‌ని విడుదల చేసి, లుక్‌ని రివీల్ చేద్దామనుకొంటున్నారట మేకర్స్. ఇప్పటికేఈ గ్లింప్స్‌కు సంబంధించిన కట్ పూర్తయిందట. ఎడిట్ వెర్షన్ కొంతమంది చూశారు. చూసినవాళ్లంతా 'నెక్ట్స్ లెవల్' అంటూ ప్రశంసలు కురిపించారట. గ్లింప్స్ మామూలుగా లేదని, చరణ్ ఫ్యాన్స్ చొక్కాలు చింపుకోవడం ఖాయమని తెలుస్తోంది. అయితే పుట్టిన రోజున చరణ్ హైదరాబాద్‌లో ఉండడం లేదని, ఫ్యామిలీతో కలిసి టూర్‌కి వెళు న్నారని తెలిసింది. 'గేమ్ ఛేంజర్' తరవాత.. చరణ్ నుంచి వస్తున్న సినిమా ఇది. గేమ్ ఛేంజర్ ఫెయిల్యూర్‌తో చరణ్‌కి విమర్శించిన వారికి సమాధానం చెప్పేలా బుచ్చిబాబు గ్లింప్స్ డిజైన్ చేశార్ట. రెహమాన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. స్పోర్ట్స్ నేపథ్యంలో సాగే పీరియాడికి డ్రామాలో జాన్వీ కపూర్ కథానాయిక. కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ ముఖ్య పాత్ర పోషిస్తున్నారు.

## రోహిత్‌ను టార్గెట్ చేసి కొట్టారు.. స్కెచ్ వేసి మరీ..

ఇంటర్నేషనల్ క్రికెట్‌లో దుమ్మురేపుతున్న రోహిత్ శర్మ.. ఐపీఎల్ తాజా ఎడిషన్‌లోనూ చెలరేగుతాడని అభిమానులు అనుకున్నారు. గత కొన్ని సీజన్లుగా క్యాష్ రిచ్ లీగ్‌లో హిట్‌మ్యాన్ బ్యాట్ అంతగా మోగట్లేదు. కాబట్టి ఈసారైనా మ్యాజిక్ చేస్తాడేమోనని ఫ్యాన్స్ గంపెడాశలు పెట్టుకున్నారు. టీమిండియా తరఫున అదరగొడుతుండటంతో అదే ఫామ్‌ను ముంబై ఇండియన్స్ తరఫునా కంటిన్యూ చేస్తాడని ఆశించారు. కానీ తొలి మ్యాచ్‌లోనే అతడు ఫ్లాప్ అయ్యాడు. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో 4 బంతుల్లో డకౌటై నిరాశగా వెనుదిరిగాడు. అయితే సరిగ్గా గమనిస్తే హిట్‌మ్యాన్ డిస్మిసల్ వెనుక పక్కా స్కెచ్ ఉన్నట్లు కనిపిస్తోంది. దాని గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

### ఇదేం కొత్త కాదు

ఇవాళ్టి మ్యాచ్‌లో రోహిత్‌ను లెఫ్టార్మ్ పేసర్ ఖలీల్ అహ్మద్ ఔట్ చేశాడు. అది కూడా తొలి ఓవర్‌లోనే. పేసర్లు, స్పిన్నర్లు అనే తేడాల్లేకుండా ఎదురొచ్చిన ప్రతి బౌలర్‌ను బాదిపారేస్తుండటాడు హిట్‌మ్యాన్. అయితే లెఫ్టార్మ్ పేసర్లను ఎదుర్కోవడంలో అతడు కొంత తడబడుతుంటాడు. ఈ తరహా బౌలర్ల బంతులు యాంగిల్ వల్ల అతడ్ని ఇబ్బందికి గురిచేసిన సందర్భాలు చాలానే ఉన్నాయి.

## ఆది సాయికుమార్ 'షణ్ముఖ'తో హిట్ కొట్టాడా..

కొందరు అదృష్టవంతులు ఉంటారు... విజయాలు దక్కకపోయినా... అవకాశాలకు మాత్రం కొదవ ఉండదు. ఆ కేటగిరికి చెందిన హీరోనే ఆది సాయికుమార్ అతనికి సాలిడ్ హిట్ వచ్చి ఎన్నేళ్ళు అయ్యిందంటే చెప్పడం కష్టం. అయినా అవకాశాలు వెతుక్కుంటూ వస్తున్నాయి. వాటిలో కాస్తంత భిన్నమైన కథలనే ఎంచుకుని ఆది చేస్తున్నాడు కానీ విజయం మాత్రం ముఖం చాటేస్తోంది. ఆది సాయికుమార్ హీరోగా షణ్ముగం సాప్పని తెరకెక్కించిన డివోషనల్ థ్రిల్లర్ 'షణ్ముఖ' శుక్రవారం జనం ముందుకొచ్చింది. అది ఎలా ఉందో చూద్దాం. ఆ మధ్య సాప్పని బ్రదర్స్ 'శాసనసభ' పేరుతో భారీ స్థాయిలో ఓ సినిమాను నిర్మించారు. అది ఆశించిన స్థాయిలో ఆడలేదు. అయినా వెనుకడుగు వేయకుండా ఇప్పుడు 'షణ్ముఖ' చిత్రాన్ని నిర్మించారు. విశేషం ఏమంటే... ఈ సినిమాకు ఆ అన్నదమ్ముల్లో ఒకరైన షణ్ముగం సాప్పని డైరెక్టర్! అంతేకాదు... ఇందులో ఓ కీలక పాత్ర కూడా పోషించాడు. 'కేజీఎఫ్, సలార్' చిత్రాలకు సంగీతం అందించిన రవి బస్రూర్ దీనికి మ్యూజిక్ అందించాడు. అవికా గోర్ హీరోయిన్ గా నటించింది.





ఇంతకూ సినిమా కథేంటంటే... ఓ గ్రామంలో ఉండే విగాండ (చిరాగ్ జానీ)కి కొడుకు పుడతాడు. అతనికి ఆరు ముఖాలు ఉంటాయి. వికృతంగా ఉన్న ఆ కొడుకు మామూలుగా మారాలంటే వివిధ రాశులకు చెందిన యువతులను బలి ఇవ్వాలని ఓ మాంత్రికుడు చెబుతాడు. దాంతో బావమరిది సాయంతో అమ్మాయిలను కిడ్నాప్ చేయించి, హత్య చేస్తుంటాడు విగాండ. రీసెర్చ్ స్కాలర్ సారా (అవికా గోర్) దృష్టిలోకి ఈ అమ్మాయిల మిస్సింగ్ అంశం వస్తుంది. దీనిపై పరిశోధన చేయాలని ఆమె భావిస్తుంది. అందుకోసం గతంలో తాను బ్రేకప్ చెప్పిన పోలీస్ ఆఫీసర్ కార్తీ (ఆది సాయికుమార్) సాయం కోరుతుంది. మొదట ఆమె వాదనలో పసలేదని భావించిన ఆది... ఆ తర్వాత నిజాన్ని తెలుసుకుంటాడు. కిడ్నాప్ కు గురి అయిన అమ్మాయిలు, ఆత్మహత్యకు పాల్పడుతున్న వారి బోయ్ ఫ్రెండ్స్ గురించి ఆచూకీ తీయడం మొదలెడతాడు. ఈ మొత్తం వ్యవహారానికి సూత్రధారి అయిన విగాండ ను కార్తీ, సారా పట్టుకోగలిగారా? అతనికి చట్టప్రకారం శిక్ష వేయించగలిగారా? కురూపిగా పుట్టిన కొడుకును మామూలు వాడిని చేయాలనుకున్న విగాండ కోరిక నెరవేరిందా? లేదా? అనేదే ఈ చిత్ర కథ.

# క్రీడోదయం

## తొలి మ్యాచ్‌లో హైదరాబాద్‌దే విజయం

### పోరాడి ఓడిన రాజస్తాన్..


హైదరాబాద్‌లో క్రికెట్ ప్రేమికులకు అసలు సిసలైన క్రికెట్ మజా అందింది. ఇరు జట్ల బ్యాటర్లు బౌండరీల వర్షం కురిపించి అభిమానులను అలరించారు. హైదరాబాద్ నిర్దేశించిన భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో రాజస్తాన్ బ్యాటర్లు కూడా ధీటుగానే స్పందించారు. అయితే వారి పోరాటం సరిపోలేదు. దీంతో హైదరాబాద్ చేతిలో రాజస్తాన్ జట్టు 45 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 242 పరుగులు మాత్రమే చేయగలిగింది.



టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న రాజస్తాన్ జట్టుకు హైదరాబాద్ బ్యాటర్లు చుక్కలు చూపించారు. ముఖ్యంగా ఇషాన్ కిషన్ (47 బంతుల్లో 4 సిక్స్‌లు, 9 ఫోర్లతో 100) మెరుపు శతకంతో తన సత్తా చాటాడు. ఐపీఎల్‌లో తొలి సెంచరీ చేశాడు. ట్రావిస్ హెడ్ (31 బంతుల్లో 3 సిక్స్‌లు, 9 ఫోర్లతో 67) అద్భుత ఆరంభాన్ని అందించాడు. అందరూ సమష్టిగా రాణించడంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 279 పరుగులు చేసింది. రాజస్తాన్ బౌలర్లు అందరూ ధారాళంగా పరుగులు సమర్పించుకున్నారు. అందరూ ఓవర్‌కు దాదాపు 10 పరుగులు ఇచ్చారు. తీక్షణ రెండు వికెట్లు దక్కించుకున్నాడు. దేశ్‌పాండే మూడు వికెట్లు తీశాడు. సందీప్ ఒక వికెట్ దక్కించుకున్నాడు.

287 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన రాజస్తాన్‌కు మంచి ఆరంభం దక్కలేదు. 50 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో ధ్రువ్ జురెల్ (35 బంతుల్లో 6 సిక్స్‌లు, 5 ఫోర్లతో 70), సంజూ శాంసన్ (37 బంతుల్లో 4 సిక్స్‌లు, 7 ఫోర్లతో 66) విజయంపై ఆశలు రేకెత్తించారు. వారు అవుటైన తర్వాత విజయంపై ఆశలు సన్నగిల్లాయి. అయితే చివర్లో హెట్ మేయర్ (23 బంతుల్లో 42), శుభమ్ దూబే (11 బంతుల్లో 34) పోరాడారు. కానీ అప్పటికే సాధించాల్సిన రన్‌రేట్ పెరిగిపోవడంతో రాజస్తాన్ టీమ్‌కు ఓటమి తప్పలేదు. హైదరాబాద్ బౌలర్లలో హర్షల్ పటేల్, సిమర్జీత్ సింగ్ రెండేసి వికెట్లు పడగొట్టారు. షమీ, ఆడమ్ జంపా ఒక్కో వికెట్ తీశారు.

## సొంత రికార్డును బ్రేక్ చేసిన ఎస్‌ఆర్‌హెచ్..



### ఇది రాక్షసుల జాతర

కాటేరమ్మ కొడుకులు మళ్లీ చెలరేగారు. గత సీజన్‌లో ఎలాగైతే విధ్వంసకాండ సృష్టించారో.. అదే రీతిలో ఐపీఎల్ నయా సీజన్‌లోనూ దుమ్మురేపారు. రాజస్థాన్ రాయల్స్‌తో జరుగుతున్న ఫస్ట్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తన రికార్డును తానే బద్దలుకొట్టింది. ఉప్పల్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌కు దిగిన కమిన్స్ సేన.. 20 ఓవరల్లో 286 పరుగులు చేసింది. ఐపీఎల్ హయ్యెస్ట్ స్కోరు రికార్డు 287 (ఐపీఎల్ 2024) పరుగులకు కేవలం ఒక్క రన్ దూరంలో ఆగిపోయింది. కొద్దిలో రేర్ రికార్డ్ మిస్ చేసుకుంది ఆరెంజ్ ఆర్మీ.

ఐపీఎల్‌లో టీమ్స్ పరంగా హయ్యెస్ట్ స్కోర్లు అన్నీ సన్‌రైజర్స్ పేరు మీదే ఉన్నాయి. లాస్ట్ సీజన్‌లో ఒక మ్యాచ్‌లో 287 పరుగులు, ఇంకో మ్యాచ్‌లో 277 పరుగులు చేసింది కమిన్స్ సేన. తాజా సీజన్ ఫస్ట్ మ్యాచ్‌లోనే 286 పరుగులు చేసింది. ఒక్క పరుగు తేడాతో హయ్యెస్ట్ రికార్డ్‌ను మిస్ అయింది. అయితే 277 స్కోరును మాత్రం అధిగమించింది. ఈ సీజన్‌లో ఇది తొలి మ్యాచ్ మాత్రమే. ఎస్‌ఆర్‌హెచ్ ఇంకా చాలా మ్యాచులు ఆడాల్సి ఉంది. కాబట్టి కమిన్స్ చెప్పినట్లు 300 కొట్టి తీరేలా కనిపిస్తున్నారు. అదే జరిగితే వరల్డ్ టీ20 క్రికెట్ హిస్టరీలో సన్‌రైజర్స్ హైదరాబాద్ న్యూ చాప్టర్ క్రియేట్ చేసినట్లు అవుతుంది. దాన్ని బీట్ చేయడం కూడా అసాధ్యమే. మరి.. సన్‌రైజర్స్ ఈ సీజన్‌లో ఇంకెన్ని రికార్డులు బద్దలు కొడుతుందో చూడాలి.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609